ఈనాడు
పశ్చిమగోదావరి

ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు



☛ మా అబ్బాయి పేరు వివేక్. జ్వరం, జలుబుతో బాధపడుతున్నాడు. ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షలు చేయించడానికే రూ.1200 అయ్యాయి. మరోసారి పరీక్షలు చేయాల్సి ఉంటుందన్నారు. జ్వరం తగ్గకపోగా, డబ్బులు అయిపోతున్నాయి.
- రాజ్యలక్ష్మి, భీమవరం

అన్నీ ఉన్నాయట...

నాడి పట్టడం తప్ప!

వానాకాలంతో ముసురుతున్న రోగాలు · ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందని వైద్యం

వైద్యులు లేరు, పనిచేయని పరికరాలు · ప్రైవేట్ వైపు రోగుల పరుగులు

ఇంట్లో కేరింతలు కొడుతూ, సందడి చేసే చిన్నపిల్లలు ఏ మాత్రం నీరసంగా ఉన్నా కుటుంబ సభ్యులకు ఒక్కటే ఆందోళన. ఎందుకంటే చిన్న వయసులో పిల్లలు పడే బాధలు చెప్పలేక, వ్యాధి తీవ్రతను తట్టుకోలేక అల్లాడుతుంటారు. వారికి సమీపంలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేయించాలని వెళ్తే అక్కడ వైద్యులుంటే పరికరాలు ఉండవు. వైద్యులు ఉంటే పరీక్షలు చేసేవారు ఉండరు. రోగంతో ఊపిరి పీల్చుకోవడానికే ఇబ్బంది పడుతున్న పిల్లలను తీసుకుని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్తే పరీక్షలు చేస్తేకాని చేయి పట్టలేమంటూ రూ.వేలు గుంజుతున్నారు.

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

ఓ వైపు జోరుగా వర్షాలు కురుస్తున్నాయి.. మరో వైపు జ్వరాలు విజృంభిస్తున్నాయి. సామాన్యులతో పాటు మధ్య తరగతి ప్రజలు పిల్లలను తీసుకుని ప్రభుత్వాసుపత్రులకు వెళ్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఏలూరు ప్రధాన ఆసుపత్రి వరకు పిల్లల చేయి పట్టి చూసే వారు కరవయ్యారు. మరికొన్ని ఆసుపత్రుల్లో ఇన్‌ఛార్జులే దిక్కు. ఒకే వైద్యుడు వారంలో మూడ్రోజులు ఒక చోట మిగిలిన మూడు రోజులు మరోచోట. ఎక్కడా పూర్తిగా సేవలు అందడం లేదు. మిగిలిన రోజుల్లో అంటే సమాధానం లేని ప్రశ్నగానే మిగిలిపోతోంది.

ఆ ముగ్గురూ లేరు.. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులను పరిశీలిస్తే ప్రతి రోజు 1250కు పైగా జ్వర కేసులు నమోదు **(మిగతా 2లో)**



నిరుపయోగంగా వైద్య పరికరాలు



ఉద్ధృతంగా ప్రవహిస్తున్న పందికోడు డ్రెయిన్

వానొచ్చె... వరదొచ్చె!

50 వేల ఎకరాల రైతులకు వర్షాకాలంలో బెంగే

కొల్లేరు డ్రెయిన్ల తవ్వకం ఉప్పుటేరు వరకూ లేక ముంపు

నిడమర్రు, ఉంగుటూరు మండలాల్లో ఇక్కట్లు

ఈనాడు ఏలూరు

ఆధునికీకరణ పనులు అసంపూర్తిగా జరగడంతో కొన్ని ప్రాంతాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడితే పొలాలు ఎక్కడ ముంపునకు గురవుతాయోననే బెంగతో బెంబేలు పడుతున్నారు. ప్రధానంగా కొల్లేరులో ఈ సమస్య అధికంగా ఉంది. వాస్తవానికి కాంటూరు నిబంధనల పేరుతో ఇక్కడ ప్రతిపాదిత పనులు ఉప్పుటేరు వరకూ జరపకపోవడంతో పడిన నీరు కొల్లేరులోనే ఉండి పొలాలు ముంపునకు గురవుతున్నాయి. ఏటా సుమారు లక్ష ఎకరాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జిల్లావ్యాప్తంగా మొత్తం రూ. 1300 కోట్ల విలువైన డెల్టా ఆధునికీకరణ పనులు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా దీనిలో ఇప్పటికి రూ. 700 కోట్ల పనులు పూర్తి చేశారు. మిగిలిన రూ. 600 కోట్లు చేయాల్సి ఉండగా ఈ పనుల్లో ప్రతీ సంవత్సరం ప్రాధాన్యం కలిగినవి మాత్రమే చేయాలని నిర్ణయించారు. దీనిలోభాగంగా గడిచిన సంవత్సరం సుమారు రూ. 100 కోట్ల విలువైన పనులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఎప్పటిమాదిరిగానే కాలువలు తిరిగి తెరవడం, పనులు చేయడానికి వీలులేదని చెప్పడంతో రూ. 70 కోట్ల వరకూ మాత్రమే పూర్తయ్యాయి. ఈ అనుభవాలను పరిగణనలోకి తీసుకున్న అధికారులు ఈ సంవత్సరం ఆధునికీకరణ పనులు పక్కా ప్రణాళికతో చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొన్నిరోజులపాటు ఈ దృఢచిత్తం ఉన్నా తర్వాత **(మిగతా 2లో)**

మృత్తికా గణపతిం.. మంగళకరం



వినాయక చతుర్థి సమాజ హితాన్ని కోరే పండుగ. పార్వతీదేవి నలుగుపిండితో బొమ్మను చేసి ప్రాణం పోసి వినాయకుడిని సృష్టించింది. దీనికి ప్రతీకగా మట్టి, పిండి, పసుపుతో గణపతిని చేసి పూజించటం సంప్రదాయం. రసాయనాలతో తయారుచేసిన విఘ్ననాథుని పూజించి, పర్యావరణానికి విఘ్నాలను 'కొని'తెచ్చుకొనేకంటే మట్టిగణపతే... మహాగణపతి అన్న సత్యాన్ని అందరం గ్రహించాలని నిపుణులు సూచిస్తున్నారు.

- కథనం 16వ పేజీలో

అన్నీ ఉన్నాయట... నాడి పట్టడం తప్ప!

(మొదటిపేజీ తరువాయి) అవుతున్నట్లు వైద్యశాఖ చెబుతుంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ సంఖ్యకు మూడింతలు ఉండే అవకాశం ఉన్నట్లు వైద్యనిపుణులు చెబుతున్నారు. ప్రతి ప్రధాన ఆసుపత్రిలో మత్తుఇచ్చే వైద్యుడు, పిల్లల వైద్య వైద్యుడు, స్త్రీల ప్రసూతి వైద్య నిపుణులు తప్పనిసరి. ఈ విధంగా ఎక్కడా లేరు. దీని బట్టి వైద్యం ఏవిధంగా అందుతుందో అర్థం చేసుకోవచ్చు.

నిరుపయోగంగా పరికరాలు

ఇటీవల కాలంలో ప్రభుత్వం పలు రకాల వైద్య పరీక్షలను అందుబాటులోకి తెచ్చింది. అందుకోసం వివిధ పరికరాలను ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచింది. వాటిని ఉపయోగించే వైద్యులు లేకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి. జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో రూ.7 లక్షల విలువైన బేబీ వార్మర్, ఫొటోథెరపీ వంటి పరికరాలు అందుబాటులో ఉంచినా ఉపయోగించక మూలకు చేరాయి. దీంతో శిశువుకు అత్యవసర వైద్యం అందించాలంటే ప్రైవేటు ఆసుపత్రుల వైపు పరుగులు పెట్టాల్సి వస్తోంది. అక్కడ బేబీ వార్మర్, ఫొటోథెరపీలో ఉంచినందుకు వేలకు వేలు చెల్లించాల్సి వస్తుంది.

❐ ప్రభుత్వం మెడాల్ సంస్థకు వైద్య పరీక్షలు చేసే బాధ్యత అప్పగించింది. ఆ సంస్థ కేవలం రక్తం గ్రూపు, కామెర్లు వంటి పరీక్షలకే పరిమితం అవుతుంది. సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 26 రకాలు, ఏరియా ఆసుపత్రుల్లో 35, జిల్లా ఆసుపత్రిలో 42 రకాలు పరీక్షలు చేయాల్సి ఉన్నా అవి బోర్డులకే పరిమితం అయ్యాయి. ప్రభుత్వాసుపత్రికి వెళ్లినా ప్రైవేట్ ల్యాబ్‌లకే వెళ్లాల్సిందే.

❐ కొన్ని ప్రైవేటు ల్యాబ్‌ల వారు జ్వర నిర్ధారణ పరీక్షకు రూ.300, కామెర్లు అంటే రూ.700 వరకు తీసుకుంటున్నాయి. కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఔషధాలు ఉండకపోవడంతో సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి తీసుకెళ్తున్నారు. మరికొన్ని చోట్ల ప్రైవేటు ఔషధ దుకాణాలకు పంపిస్తున్నారు.

❐ అత్యవసర సమయంలో వెంటిలేటర్‌ను ఉపయోగించాలంటే కేవలం జిల్లా ఆసుపత్రులోనే అందుబాటులో ఉంది. డెంగీ, గన్యా పరీక్షలకు ఏలూరుకు వెళ్లాల్సిందే. ❐ నిత్యం రోగులతో కిటకిటలాడే ఆసుపత్రుల్లో వైద్యులు లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులనే ఆశ్రయిస్తున్నారు. భీమవరం, పాలకొల్లు ఏరియా ఆసుపత్రుల్లో వారానికి మూడ్రోజులే చిన్నపిల్లలకు వైద్య సేవలు అందుతున్నాయి. చింతలపూడి, ఆచంట, పెనుగొండ, నిడదవోలు, పోలవరం, బుట్టాయగూడెం, దెందులూరు, గోపాలపురం, భీమడోలు ప్రీహెచ్‌సీల్లో చిన్నపిల్లల వైద్యులే లేరు.

మూడేళ్లుగా వ్యాధులు ఇలా

జిల్లాలో గత మూడేళ్ల కాలంలో వ్యాధులను పరిశీలిస్తే బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉండటం గమనార్హం. వీరిలో చిన్నారుల సంఖ్య కూడా అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తుంది.

వ్యాధి	2015	2016	2017
సాధారణ జ్వరాలు (లక్షలు)	1.75	1.37	1.30
మలేరియా	682	730	196
డెంగీ	7	0	2
టైఫాయిడ్	7068	1232	902
స్వైన్‌ఫ్లూ	16	0	2
కామెర్లు	4	10	10

జిల్లాలో వైద్యం తీరు

- ☛ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు - 79
- ☛ ప్రాథమిక ఉపకేంద్రాలు - 638
- ☛ సమగ్ర పోషక ఆరోగ్య కేంద్రాలు - 16
- ☛ సమగ్ర పోషక ఉపకేంద్రాలు - 9
- ☛ వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులు - 9
- ☛ పట్టణ ఆరోగ్య కేంద్రాలు - 19
- ☛ 24 గంటలు సేవలందించే ఆసుపత్రులు - 32
- ☛ రోజూ వైద్యసేవల నిమిత్తం వచ్చే చిన్నారులు: 1250 మంది
- ☛ చిన్న పిల్లల వైద్య నిపుణుల కొరత : 34 మంది

☛ మా అమ్మాయి చిన్నారి జ్వరంతో బాధపడుతుండగా ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తే కొన్ని ఔషధాలు ఇచ్చారు. మరి కొన్ని ప్రైవేట్ దుకాణంలో కొనుగోలు చేసుకోమని చీటీ రాసిచ్చారు. పరీక్షలకు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లగా రూ.500 అయింది.
- నాగమణి, భీమవరం ఇందిరమ్మ కాలనీ


చిన్నారి

వైద్యులు, సిబ్బంది నియామకానికి చర్యలు

జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఏరియా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ కె.శంకర్రావు తెలియజేశారు. ప్రస్తుతం ఔషధాలు అందుబాటులో ఉన్నాయని, వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పులతో వైరస్ వ్యాప్తి చెంది చిన్నారులు వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి..

వాతావరణం ఇప్పటి వరకు వేడిగా ఉండి ఒక్కసారిగా చల్లబడటంతో వైరస్ వ్యాప్తి చెంది జ్వరం, దగ్గు, జలుబు, కామెర్లు, డయేరియా తదితర వ్యాధులు విజృంభిస్తాయి. కాచి చల్లార్చిన నీటినే తాగాలి. వేడిగా ఉన్న ఆహార పదార్థాలనే తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తప్పనిసరి. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. జలుబు, జ్వరం తీవ్రత మూడ్రోజుల వరకు ఉంటుంది. ఆ సమయంలో చలిగాలులు తగలకుండా చూడాలి.
- జె.కృష్ణకిశోర్, ప్రభుత్వాసుపత్రి వైద్యుడు, భీమవరం

వానొచ్చె... వరదొచ్చె!

(మొదటిపేజీ తరువాయి) నిర్లక్ష్యం పట్టుకుంది. దీంతో ఈసారి కూడా అదేతంతు నడిచింది. జిల్లాలో కాలువలు కింద 57 పనులను రూ. 65 కోట్లతోనూ, అలాగే డ్రెయిన్ల కింద 49 పనులను రూ. 45 కోట్లతో చేపట్టాలని నిర్ణయించారు. ఈ పనులకు టెండర్లు కూడా పిలిచారు. మొత్తం రూ. 110 కోట్ల విలువైన పనులు కాగా దీనిలో సీజన్ ముగిసే నాటికి సుమారు రూ. 80 కోట్ల వరకూ పనులు ప్రారంభమయ్యాయి. వీటిలో కూడా రూ. 50 కోట్ల విలువైన పనులు పూర్తికాగా మిగిలినవి ప్రారంభించి వదలిపెట్టారు. ఈలోపుగా వర్షాలు రావడంతో పనులు నిలిపివేశారు. ఇప్పటికీ కొన్నిచోట్ల పనులు జరుగుతున్నప్పటికీ అత్యంత ప్రాధాన్యమైనవి తప్ప మిగిలిన పనులపై దృష్టిలేదు. ప్రారంభమైన వాటిలో కూడా గట్లు పటిష్ఠం, పూడికతీత పనులే అధికంగా ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా సాధారణ పనులు కాకుండా పూడికతీత నిమిత్తం మరికొన్ని నిధులు కేటాయించారు. అలాగే డ్రెయిన్లలో 31 పనులకు రూ. 2.60 కోట్లు కేటాయించారు. డ్రెయిన్లలో పనులు అంతగా చేయకపోవడం వల్ల ఈ వర్షాకాల సీజన్‌లో సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆధునికీకరణ పనులు చేయకపోవడం వల్ల ప్రధానంగా నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు, పెనుగొండ మండలాల్లోని శివారు ప్రాంతాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.



పెదనిండ్రకొలనులో నీటమునిగిన పొలాలు

కొల్లేరు పనులు గాలికి...

జిల్లాలో వివిధ మండలాలను కలుపుతూ కొల్లేరు విస్తరించింది. దీని పరిధిలో లక్ష ఎకరాల వరకూ వరి సాగవుతోంది. కొల్లేరులో కూడా 64 డ్రెయిన్లు నిర్మాణమై ఉండగా వీటిని ఉప్పుటేరుకు అనుసంధానించారు. కాలక్రమంలో అవి వివిధ కారణాలతో కుంచించుకుపోయాయి. వాస్తవానికి కొల్లేరులో పరిస్థితులను పరిశీలించిన కమిటీ కూడా ఇక్కడ డ్రెయిన్లను చివరివరకూ అంటే సున్న కాంటూరు వరకూ తవ్వి ఉప్పుటేరు వరకూ ఉన్న మార్గం మొత్తాన్ని తవ్వితే ముంపు సమస్య ఉండదని చెబుతున్నారు. ఆధునికీకరణలో రూ.వంద కోట్లు కొల్లేరులో డ్రెయిన్ల ఆధునికీకరణకు కేటాయించినా అటవీ నిబంధనల పేరుతో సున్న కాంటూరు వరకూ పనులు ప్రతిపాదించలేదు. దీంతో చేసిన పనులు తక్కువేకాగా అవికూడా అసంపూర్తిగా ఉండటంతో వర్షాకాలంలో వచ్చిన నీరు వచ్చినట్లుగా వెనక్కి తన్నుతోంది. వందశాతం నీరు కొల్లేరులో ఉంటే దీనిలో 10 శాతం మాత్రమే ఉప్పుటేరులో కలుస్తుంది. ఉదాహరణకు కొల్లేరు డ్రెయిన్లు తవ్వక పోవడం వల్ల నిడమర్రు మండంలో కొన్ని ప్రాంతాలు చిన్నపాటి వర్షం వచ్చినా ముంపునకు గురవుతున్నాయి. ఇక్కడ పందికోడు, తోకలపల్లి డ్రెయిన్లు ఉండగా ఇవి కొల్లేరులో కలిసి అక్కడి నుంచి పైన పేర్కొన్న విధంగా ఉప్పుటేరులో కలుస్తాయి. వీటిని తవ్వక పోవడం వల్ల నీరుమొత్తం వెనక్కి తన్నుతోంది. ఫలితంగా క్రొవ్విడి, బావాయిపాలెం, చానమిల్లి, పెదనిండ్రకొలను, దేవరగోకవరం గ్రామాలతోపాటు ఉంగుటూరు మండలం రాచూరు, సీతారామపురం, గుణపల్లి గ్రామాల్లో పొలాలకు కూడా ముంపు ముప్పు ఏర్పడుతుంది. మొత్తంగా కొల్లేరులో లక్ష ఎకరాల్లో సాగు జరుగుతుండగా ఈ పొలాల్లో కనీసం 50 వేల ఎకరాలకు ముంపు సమస్య ఏర్పడుతోంది. దీనిపై జలవనరులశాఖ ఎస్ఈ శ్రీనివాస్ 'ఈనాడు'తో మాట్లాడుతూ వేసవి సీజన్‌లో అధికంగా పనులు చేశామని, వర్షాలు రావడంతో పనులు అవసరమైన ప్రాంతాల్లో చేపడుతున్నామన్నారు. కొల్లేరులో కూడా అవసరమైన ప్రాంతాల్లో పనులు చేశామని, మరోసారి వీటిని పరిశీలిస్తామన్నారు.

మీ కోసం

ఇలా చేస్తే అర్హులకే సొంతిల్లు



◆ పురపాలకలోనే దరఖాస్తులు ◆ అంతర్జాలంలో నమోదు తప్పనిసరి
◆ దళారులను ఆశ్రయించొద్దు ◆ రెండోవిడత అందరికీ గృహాలతో మరో సదావకాశం

పాలకొల్లు, న్యూస్‌టుడే: జిల్లాలో అందరికీ గృహాలు పథకానికి సంబంధించి రెండో విడతలో మంజూరైన ఆరు పట్టణాల్లో సొంతిల్లులేని పేద, మధ్య తరగతి వర్గాలకు కొంత అయోమయ పరిస్థితి కనిపిస్తుంది. ఇంటి కోసం దరఖాస్తు ఎక్కడ అందించాలో తెలియక కలవరపడుతున్నారు. ఇదే అసరా తీసుకుని కొందరు దళారులు ఇల్లు ఇప్పిస్తామంటూ మోసపూరిత మాటలు చెబుతున్నారు. దరఖాస్తును అంతర్జాలంలో పొందుపర్చే పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన్, ఎన్టీఆర్ నగర్ పథకంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు జరిపే ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి 2017-18 సంవత్సరానికి ఏలూరు, తణుకు, నరసాపురం, నిడదవోలు, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం పట్టణాలను ఎంపిక చేశారు. మొత్తమ్మీద 22,222 గృహాలు నిర్మించనున్నారు. ఇప్పటికే ఆయా పట్టణాల్లో అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలంటే ఎవరిని ఆశ్రయించాలో తెలియడం లేదు. ఈ నేపథ్యంలో సంబంధిత టిడ్కో అధికారులు దరఖాస్తుకు సంబంధించిన మార్గదర్శకాలను వెల్లడించారు. వీటిని ఆచరిస్తే అందరి సొంతింటి కల తీరుతుంది.

జిల్లాలో ఆరు పట్టణాల్లో అమలు జరగబోయే అందరికీ గృహాలకు సంబంధించి అర్హులైన పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. దీర్ఘకాలికంగా సొంతింటి కోసం అనేకసార్లు దరఖాస్తులు చేసుకుని పురపాలక సంఘం, రెవెన్యూ కార్యాలయాల తోపాటు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగారు. చివరకు సొంతింటి కల నెరవేరబోతుందని సంతోషంగా ఉన్నా దరఖాస్తు చేసుకునే విధానంలోనే కొందరు ఇబ్బంది పడుతున్నారు. కొత్తగా మళ్లీ ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో, ఎవరికి అందించాలో తెలియక అయోమయ పరిస్థితిల్లో కొట్టుమిట్టాడుతున్నారు. తొలివిడతలో మూడు పట్టణాలకు మంజూరుకాగా రెండో విడతలో మరో ఆరు పట్టణాలకు ఇళ్ల కేటాయింపు జరిగిన విషయం ఆయా పట్టణాల్లో చాలామంది ప్రజలకు తెలియక దరఖాస్తు చేసుకోలేకపోయారు. ఇప్పుడు చేసుకుందామన్న సంబంధిత పట్టణాల పురపాలక అధికారులు సరైన సమాచారాన్ని ప్రచారం చేయలేకపోయారని ఆయా పట్టణవాసులే బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇప్పుడైనా స్పందించి తమకు సొంతిల్లు వచ్చేలా దరఖాస్తులకు పురపాలక సంఘాల్లో ప్రత్యేక కేంద్రాలను తెరవాలని విన్నవిస్తున్నారు.

పీఎంఏవై వెబ్‌సైట్‌లో నమోదు

అందరికీ గృహాలుకు సంబంధించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) వెబ్‌సైట్‌లో దరఖాస్తును తప్పనిసరిగా పొందుపర్చుకోవాలి. దీనికి సంబంధించిన దరఖాస్తులో అన్ని వివరాలను నమోదు చేసి ఆయా పురపాలక కార్యాలయాల్లో దరఖాస్తుదారులు స్వయంగా అందజేయాలి. అక్కడ అంతర్జాలంలో సంబంధిత ఉద్యోగులు నమోదు చేస్తారు. ఇందులో పేరు, తండ్రి లేదా భర్త పేరు, రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, ఊరు, నివాస వివరాలు, ఆధార్, రేషన్, ఓటరు గుర్తింపు కార్డుల నెంబర్లు, వ్యక్తిగత బ్యాంకు ఖాతా నంబర్, సొంతిల్లు ఉందా లేదా అనే ధ్రువీకరణ, చరవాణి నంబరు, కుటుంబ యజమాని నెలసరి ఆదాయం ఇలా సమగ్ర వివరాలను పొందుపరుస్తారు.

పట్టణాల వారీగా ఇళ్ల మంజూరు ఇలా

పట్టణం	మంజూరైన గృహాలు
★ ఏలూరు	11,816
★ తణుకు	2920
★ నరసాపురం	1720
★ నిడదవోలు	1755
★ కొవ్వూరు	1904
★ జంగారెడ్డిగూడెం	2107

అర్హతలు ఇవీ..

సొంతిల్లు పొందాలంటే అర్హత కలిగి ఉండాలి. అందుకు ప్రధానంగా కుటుంబ యజమాని సంవత్సర ఆదాయం రూ.3 లక్షలు మించరాదు. తప్పనిసరిగా తెలుపు రేషన్‌కార్డు ఉండాలి. ఆయా పట్టణాల్లో నివాసం ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. సొంతిల్లు, ఇతర ఆస్తులు ఉండకూడదు. బ్యాంకు ఖాతా, ఆధార్‌కార్డు తప్పనిసరి. తెలుపు రేషన్‌కార్డులో ఉన్న ఏ ఒక్కరూ గతంలో ప్రభుత్వ ఇంటి స్థలం, గృహ రుణ మంజూరు వంటివి పొంది ఉండరాదు.

మీసేవలో అవకాశం ఇస్తే..

ఇంటికి సంబంధించి దరఖాస్తును అంతర్జాలంలో పొందుపర్చేందుకు ఆయా పట్టణాల్లోని మీ-సేవలకు వెసులుబాటు కల్పించాలని పట్టణవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనివల్ల ఆయా మీ-సేవలకు బాధ్యతతో పాటు ప్రజలకు కొంత సులువుగా ఉండడంతోపాటు ఇబ్బంది తప్పుతుందని అభిప్రాయపడుతున్నారు. కొన్ని జిల్లాల్లో ఈ తరహా విధానం అమలు జరుగుతుందని చెబుతున్నారు.

దళారుల ప్రమేయం..

అందరికీ గృహాలు దళారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. తొలి విడతలో ఎంపికైన మూడు పట్టణాల్లోనూ కొందరు దళారులు లబ్ధిదారులను నమ్మించి అక్రమ వసూళ్లకు పాల్పడిన బాగోతాలు వెలుగు చూశాయి. లబ్ధిదారుల జాబితాలో అర్హుల పేర్లు గల్లంతై అనర్హులకు దక్కాయి. ఇటువంటి పరిస్థితులను 'ఈనాడు' కథనాల రూపంలో వెలుగులోకి తీసుకొచ్చిన విషయం విదితమే. ఇప్పుడు ఈ ఆరు పట్టణాల్లోను దళారుల ప్రమేయం కనిపిస్తోంది. దరఖాస్తు పేరిట కొందరు అమాయకుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. వీరే ఇల్లు ఇప్పిస్తామనే భరోసా కల్పిస్తూ దరఖాస్తులను నేరుగా పురపాలక సంఘ కార్యాలయాల్లో అందజేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అందుకు పేదవర్గాల నుంచి రూ.వెయ్యి నుంచి రూ.5 వేల వరకు ఖర్చుల పేరిట వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం.

అందరికీ గృహాలకు 31 వరకు గడువు పెంపు

ఈనాడు కథనానికి స్పందన

జిల్లాలో తొలి విడతలో అమలు జరుగుతున్న అందరికీ గృహాలకు లబ్ధిదారులు చెల్లించే వాటా సొమ్ము గడువును మరోసారి ప్రభుత్వం పెచ్చింది. శనివారం గడువు ముగిసే నాటికి 50 శాతం లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో డీడీలు చెల్లించకపోవడంతో తాజాగా ఈనెల 31వతేదీ వరకు పెంపు నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత టిడ్కో అధికారులు తెలిపారు. దీంతో మరోసారి పేద, మధ్య తరగతి వర్గాలకు సొమ్ము చెల్లించుకునే వెసులుబాటు కలిగింది. 'సొంతింటి 'కల'వరం' శీర్షికన 'ఈనాడు'లో శనివారం కథనం వెలువడడంతో ఉన్నతాధికారులు స్పందించడంతో ప్రకటన వెలువడింది.

పాలకొల్లు, భీమవరం, తాడేపల్లిగూడెం పట్టణాల్లో నిర్మితమవుతున్న ఇళ్లకు మొదటి వాయిదా సొమ్మును సగంమంది మాత్రమే డీడీల రూపంలో ఆయా పురపాలక సంఘాలకు అందించారు. ఈ నేపథ్యంలో ఈ మూడు పట్టణాల్లో మొత్తంగా 22,035 ఇళ్లు మంజూరుకాగా సగం వరకు మిగిలిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో అందరికీ గృహాలు అందించాలనే ఉద్దేశంతో చివరిగా అవకాశాన్ని ఇచ్చింది. ఈసారి ఎటువంటి పరిస్థితుల్లోను పెంచేదిలేదంటూ తేల్చి చెప్పింది. మరో పన్నెండు రోజుల వరకు గడువు ఉండడంతో అప్పట్లోగా అందరూ సొమ్మును చెల్లిస్తారని అధికారులు భావిస్తున్నారు. లబ్ధిదారుల్లో ఎవరైన ముందుకు రాకపోతే తమకు ఇల్లు వచ్చే భాగ్యం కలుగుతుందనే ఆశతో అర్హులైన మరికొందరు కొత్తగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. పాలకొల్లు పురపాలక సంఘంలో ఇప్పటికే ఈ తరహా దరఖాస్తులు 2500 వరకు వచ్చాయి. వీటిని ఎప్పటికప్పుడు అంతర్జాలంలోను పొందుపరుస్తున్నారు. మిగిలిన పురపాలక సంఘాల్లోను ఇదే పరిస్థితి.

బాలిక అదృశ్యంపై మహిళా కమిషన్ విచారణ

❑ 'ఈనాడు' కథనాన్ని సుమోటోగా స్వీకరించిన కమిషన్

❑ తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించి కమిషన్ సభ్యురాలు రాజ్యలక్ష్మి

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట శివారు కిందపోరకు చెందిన యువతి వేండ్ర విజయభవాని అదృశ్యం అయిన సంఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి శనివారం గ్రామానికి విచ్చేసి విచారణ చేశారు. '42 రోజులు గడుస్తున్నా జాడలేని యువతి' శీర్షికన శనివారం 'ఈనాడు'లో వెలువడిన కథనాన్ని సుమోటోగా తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులు శ్రీదేవి, శ్రీనివాస్ దంపతులను, స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎస్సై ఏజీఎస్ మూర్తి కేసు దర్యాప్తు వివరాలను ఆమెకు తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి విచారణను మరింత వేగవంతం చేయించి బాలిక ఆచూకిని తెలుసుకుంటామని కమిషన్ సభ్యురాలు రాజ్యలక్ష్మి బాలిక తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. అన్ని కోణాల్లో విచారణ జరపాలని ఆమె పోలీసులకు సూచించారు. కమిషన్ ఛైర్మన్ నన్నమనేని రాజకుమారి కూడా యువతి అదృశ్యం కేసును సీరియస్‌గా పరిగణించి వివరాలు అందించాలని కోరినట్లు ఆమె తెలిపారు. ఆమెతో పాటు పోడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి సీహెచ్.సత్యకల్యాణి, స్థానిక మహిళా నాయకురాలు చిలుకూరి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



బాలిక తల్లిదండ్రులతో మాట్లాడుతున్న శిరిగినీడి రాజ్యలక్ష్మి

మీరూ బ్యూటీషియన్ అవ్వండి..!

'ఈనాడు వసుంధర కుటుంబం' ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ



సీజన్ ఏదైనా ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవాలన్నది స్త్రీలందరికీ సహజంగా ఉండే కోరికే. దీని కోసం చాలామంది బ్యూటీపార్లర్లకు సైతం పరుగులు తీస్తూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే 'ఈనాడు వసుంధర కుటుంబం' నిర్వహిస్తోన్న 'మీరూ బ్యుటీషియన్ అవ్వండి..!' ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరుకండి. సౌందర్యాన్ని పెంపొందించే వివిధ అంశాలు నేర్చుకుని బ్యుటీషియన్ కోర్సు పూర్తి చేయండి. మిమ్మల్ని మీరు అందంగా తీర్చిదిద్దుకోవడమే కాకుండా ఇతరులను అందంగా అలంకరించడం ద్వారా స్వయంఉపాధి కూడా పొందండి.

కార్యక్రమ వివరాలు:

✤ **శిక్షణ తేదీ:** ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 02 వరకు (10 రోజులు)
✤ **సమయం:** ఉదయం 10గం॥ నుంచి మధ్యాహ్నం 1గం॥ వరకు
✤ **ఫీజు:** రూ.3500/-
✤ రిజిస్ట్రేషన్లు మరియు శిక్షణ స్థలం: **ఈనాడు కార్యాలయం, ముత్యాలమ్మ గుడి దగ్గర, ఏలూరు రోడ్, తాడేపల్లిగూడెం.**
✤ ఈ కార్యక్రమానికి సంబంధించి మరిన్ని వివరాలకు **8008551062** నంబర్లో సంప్రదించగలరు. (ఉదయం 9గం॥ నుంచి సాయంత్రం 5గం॥ వరకు)

గమనిక:

✤ వసుంధర కుటుంబంలో సభ్యత్వం పొందడానికి 18సం॥ వయసు నిండిన స్త్రీలు మాత్రమే అర్హులు.
✤ ఈ కార్యక్రమానికి కొత్తగా రిజిస్టర్ చేసుకున్న వారు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోగ్రాఫ్స్ తప్పనిసరిగా వెంట తీసుకురాగలరు.
✤ కోర్సు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ అందజేస్తారు.
✤ బ్యాచ్‌కి కనీసం 10మంది అభ్యర్థులు ఉంటేనే తరగతులు నిర్వహిస్తారు.
✤ శిక్షణకు వచ్చే అభ్యర్థులు వెంట నోట్‌బుక్, పెన్ తెచ్చుకోగలరు.

నేర్పించే అంశాలు

❀ రెగ్యులర్ మేకప్ ❀ బ్రైడల్ మేకప్ ❀ రిసెప్షన్ మేకప్
❀ చెవులు కుట్టడం (ఇయర్ పియర్సింగ్) ❀ పులిపిర్ల నివారణ (వార్ట్స్ రిమూవల్) ❀ స్కిన్ వైటెనింగ్ ట్రీట్‌మెంట్ ❀ కంటి చుట్టూ ఉండే వాపుని తగ్గించే విధానాలు (పప్పీ ఐస్ ట్రీట్‌మెంట్) ❀ గాల్వానిక్ ఫేషియల్ ❀ ముఖానికి తక్షణమే మెరుపునిచ్చే ఫేషియల్ ❀ శోభి మచ్చల నివారణ
❀ చర్మం ప్రకాశవంతంగా మెరిసేందుకు బాత్ ఆయిల్ తయారీ
❀ పేను కొరుకుడు సమస్యకు చికిత్స
❀ సాధన హెయిర్‌కట్
❀ లేజర్ కమ్ స్టెప్ కట్
❀ ఫ్రంట్ ఫంకీ హెయిర్ కట్
❀ బేబీ హెయిర్‌కట్స్
❀ ప్రకాశవంతమైన చర్మం కోసం ప్రత్యేకమైన జ్యూస్ తయారీ
❀ బేబీ బాత్‌పౌడర్ తయారీ
❀ హెర్బల్ ఆయిల్ తయారీ
❀ హెర్బల్ షాంపూ తయారీ
❀ నెయిల్ ఆర్ట్స్- 10 రకాలు

దెందులూరు



పిల్లలకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టరు ప్రసాద్

ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలి

భోగాపురం (పెదవేగి), న్యూస్‌టుడే: ఆరోగ్యం విషయంలో ప్రతీ ఒక్కరు శ్రద్ధ వహించాలని ఏలూరు ఆంధ్రా ఆసుపత్రి డైరెక్టరు ఎంఎల్‌వీ ప్రసాద్ అన్నారు. పెదవేగి మండలం భోగాపురంలోని విజ్ఞాన్ పాఠశాలలో హేలాపురి వైభవ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏలూరు ఆంధ్రా ఆసుపత్రి వారు ఉచిత మెగా వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. ప్రిన్సిపల్ బీఎన్ఎస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోగం ప్రాథమిక దశలో ఉన్నప్పుడు వైద్యులను సంప్రదించాలన్నారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, దంత, రక్తపోటు, మధుమేహం తదితర అనారోగ్య సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యులు బి.శివప్రసాద్, డి.సతీష్‌కుమార్‌రెడ్డి, ఎం.శార్వాణి, అల్బర్ట్, మస్తాన్‌షేక్, హరీష్‌లు రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజరు అప్పారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అమరశ్రీ, కార్యదర్శి ఐజక్ పాల్గొన్నారు.



పిర్యాదులు స్వీకరిస్తున్న వెంకటేశ్వరరావు, గిరిజాదేవిలు

ఒక సమస్య పరిష్కారం.. రెండు కేసులు నమోదు

సోమవరప్పాడు, చల్లపల్లి(దెందులూరు), న్యూస్‌టుడే: దెందులూరు మండలం సోమవరప్పాడు శివారు చల్లపల్లిలోని గ్రామ న్యాయ సంరక్షణ సలహా కేంద్రంలో శనివారం ఒక సమస్య పరిష్కారం కాగా రెండు కేసులు నమోదయ్యాయి. న్యాయసేవ సహాయకులు చల్లపల్లి వెంకటేశ్వరరావు, గిరిజాదేవి ఫిర్యాదులు స్వీకరించారు. కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.

☛ దెందులూరు మండలం దోసపాడు గ్రామానికి చెందిన బొల్లే మోజేసు, భార్య కవితల కులాంతర వివాహం చర్చిలో జరిగింది. ఈ వివాహం ఇష్టలేక అమ్మాయి తల్లిదండ్రులు ఆమెను తీసుకుని వెళ్లిపోయారు. మోజెసుపై 498ఎ కేసు పెట్టించారు. భార్యను పిలిపించి న్యాయం చేయాలని మోజెసు ఫిర్యాదు చేశారు. ఆమెను పిలిపించి ఇద్దరికీ కౌన్సెలింగ్ ఇచ్చి ఆ జంటను కలిపారు. కేసును కూడా ఎత్తేశాలా చర్యలు చేపట్టారు.

☛ గాలాయగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వృద్ధాప్య పింఛన్లు ఇప్పించాలని కోరారు.



పిల్లలకు టీకాలు వేస్తున్న ఆరోగ్య కార్యకర్త

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు

లక్ష్మీపురం(పెదవేగి), న్యూస్‌టుడే: పెదవేగి మండలం లక్ష్మీపురం శివారు ఎంఆర్‌సీ కాలనీలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు శనివారం వేశారు. పిల్లలకు పోలియో చుక్కలు, ఎంఆర్ టీకాలు, ఇతర టీకాలు వేశారు. అదేవిధంగా గర్భిణులకు ధనుర్వాతం రాకుండా ఇంజక్షన్లు చేశారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నుంచి ఎలా రక్షణ కల్పించుకోవాలో తెలిపారు.

ఐదు కిలోల గంజాయి పట్టివేత

అమ్మపాలెం(పెదవేగి), న్యూస్‌టుడే: పెదవేగి మండలం అమ్మపాలెంలో వీరంకి సత్యనారాయణ ఇంట్లో అయిదు కిలోల గంజాయి పట్టుకున్నట్లు ఎక్సైజ్ శాఖ సీఐ కళ్యాణచక్రవర్తి తెలిపారు. అతని వద్ద గంజాయి ఉన్నట్లు వచ్చిన సమాచారంపై శనివారం అతని ఇంటిపై దాడి చేశామన్నారు. నిందితుడు పరారయ్యాడన్నారు. ఈ దాడిలో సీఐలు అజయ్‌సింగ్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఫలించనున్న అన్నదాత ఆశలు

కళకళలాడుతున్న వరి పైరు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే

అష్టకష్టాల నడుమ అన్నదాతలు ఎట్టకేలకు ఖరీఫ్ సీజన్ వరినాట్లు పూర్తి చేశారు. సీజన్ ఆరంభం నుంచి సాగు నీటి ఎద్దడితో అవస్థలు పడిన రైతులు ఇటీవల కురిసిన వర్షాలు, ప్రత్యామ్నాయ సాగునీటి ఏర్పాట్లతో శివారు ప్రాంత భూములకు సైతం నీరు పుష్కలంగా లభించడంతో ముమ్మరంగా నాట్లు పూర్తి చేశారు. పొలాలు పచ్చని వరిపైరుతో కళకళలాడుతున్నాయి.

కృష్ణా ఏలూరు కాలువ ఆయకట్టు కింద ఏటా సాగునీటి ఎద్దడితో ఖరీఫ్‌సాగుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కుంటల్లో, చెరువుల్లో ఆయిల్ ఇంజిన్లతో నీటిని తోడి సాగు చేసేవారు. శివారున ఉన్న ఏలూరు మండలంలోని గ్రామాలకు తూర్పులాకుల వద్ద మోటార్లతో గోదావరి జలాలను కృష్ణా కాలువలోకి మళ్లించి సాగు చేసేవారు. ఈ ఏడాది జూన్ నెలలోనే కృష్ణా కాలువకు కూడా నీటిని విడుదల చేశారు. అదే సమయంలో వర్షాలు కూడా కురవడంతో రైతులు సాగుకు సన్నద్ధమయ్యారు. వ్యవసాయ అధికారులు కూడా గ్రామాల్లో రైతులతో అవగాహన సదస్సులు నిర్వహించి ముందస్తుగా నాట్లు వేయాలని, ముందస్తు నాట్ల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ నేపథ్యంలో రైతులు జూన్‌లోనే నారుమడులు పోశారు. ఆ తర్వాత కృష్ణాకాలువకు నీటి సరఫరా నిలిచిపోవడం, వర్షాలు కురవకపోవడంతో నారుమడులు ఎండిపోవటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. నారమడుల్లో వరి నారు రోజులు దాటి ముదిరిపోయింది. పొలాలు తడవక బీడులువారి పశువులను మేపారు. జులై 6న పోణంగిపుంత ద్వారా ఏలూరు మండలంలోని గ్రామాలకు నీటిని విడుదల చేశారు. పుంత పనులు అసంపూర్తి వల్ల గట్లు బలహీనపడి గండ్లు పడి సరిగా నీరందక పోవటంతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో పది రోజుల క్రితం తూర్పులాకుల వద్ద గోదావరి జలాలను మోటార్లతో తోడి కృష్ణా కాలువలోకి మళ్లించారు. వీటికి తోడు కొద్దిరోజులుగా వరుణుడి కరుణతో వర్షాలు కూడా పడుతుండటంతో కాలువల్లో నీరు పుష్కలంగా ప్రవహిస్తోంది. శివారు భూములకు సైతం నీరు సరఫరా కావడంతో పొలాలను దమ్ములు చేయడం, నాట్లు వేయడం ఆరంభించారు. వారం రోజుల క్రితం వరకు కృష్ణా ఏలూరు కాలువ కింద సాగవుతున్న 55వేల ఎకరాలకు గాను పది వేల ఎకరాలు నాట్లు వేయాల్సి ఉండగా వాతావరణం అనుకూలించి, నీరు సమృద్ధిగా లభించటంతో నాట్లు ముమ్మరం చేశారు. పెదపాడురోడ్డులో సత్యనారాయణపురం సమీపంలో ఐదారు వందల ఎకరాలు మినహా మిగతా పొలాల్లో నాట్లు పూర్తి చేశారు. గత ఏడాది సెప్టెంబరు నెలాఖరువరకు నాట్లు వేస్తూనే ఉన్నారు. ఈ ఏడాది ఒక నెల రోజులు ముందు నాట్లు వేసినట్లు రైతులు చెబుతున్నారు. వర్షాలకు వరి పైరు ఏపుగా పెరుగుతోందని.. ఈ ఏడాది ఖరీఫ్‌సీజన్‌లో ఆశించిన పంట దిగుబడులు లభిస్తాయని రైతులు ఆశిస్తున్నారు. ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండితే గత రబీలో అపరాలు నష్టపోయిన రైతులు నష్టాల నుంచి గట్టెక్కవచ్చునని ఎంతో ఆశతో ఉన్నారు. ఏదీ ఏమైనా సాగునీటి ఎద్దడి నడుమ అష్టకష్టాల పడిన అన్నదాతల ఆశలు ఫలించాయి.



కొత్తముప్పర్రులో వేస్తున్న నాట్లు

కొత్తముప్పర్రు, పాతముప్పర్రు (పెదపాడు), న్యూస్‌టుడే: వరుణుని కరుణ కోసం కొండంత ఆశగా ఎదురు చూస్తున్న డెల్టా రైతులకు రెండురోజులుగా కురుస్తున్న వర్షాలు ఊరటను ఇచ్చాయి. ఈ వర్షాలు చివరి ఆయకట్టులోని వరి పొలాలకు జీవం పోశాయి. పెదపాడు మండలంలో 6,734 హెక్టార్లలలో వరిసాగు చేయాల్సి ఉండగా 5,545 హెక్టార్లలో ఇప్పటి వరకు వరినాట్లు పడ్డాయి. ఇంకా 1,189 హెక్టార్లలో పడాల్సి ఉంది. ప్రధానంగా కొత్తముప్పర్రు, పాతముప్పర్రు, అందేఖాన్‌చెరువు తదితర గ్రామాల్లో వరినాట్లు పడాల్సి ఉంది. ఇవి ఏలూరు-కృష్ణ కాలువకు చివర ఉండటంతో సాగునీరు అందక నాట్లు పడలేదు. ఇప్పటి వరకు ప్రతికూల పరిస్థితి ఉండటంతో ఆందోళన చెందిన రైతులు ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు నాట్లు వేసేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇదే పరిస్థితి మరో రెండు రోజులు కొనసాగితే వరినాట్లు పూర్తిస్థాయిలో పూర్తి అవుతాయని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.



రహదారిపై నిలిచిన నీరు

రహదారిపై నీరు నిలిచి రాకపోకలకు వెతలు

సానిగూడెం (దెందులూరు), న్యూస్‌టుడే: దెందులూరు మండలం సానిగూడెంలో రహదారిపై నీరు నిలిచి రాకపోకలకు అంతరాయంగా కలుగుతోంది. రహదారి పక్కన మురుగు కాలువ సక్రమంగా లేకపోవడంతో నీరు దిగువకు పోవడంలేదు. దీనికితోడు పశువుల ఎరువును రహదారి పక్కనే వేస్తుండడంతో అది జారి కాలువ మూసుకుపోతోంది. గంగన్నగూడెం, గాలాయగూడెం, గోపన్నపాలెం తదితర గ్రామాలకు చెందిన వారు ఈ మార్గంలో మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. దీనికి ఆనుకొని ఉన్న గృహాల వారు ఇళ్ల నుంచి బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు.

తేనెటీగల సంతతిని కాపాడడం ఎంతో అవసరం

విజయరాయి(పెదవేగి), న్యూస్‌టుడే: ప్రపంచ మానవాళి మనుగడకు తేనె టీగల సంతతిని కాపాడుకోవడం ఎంతో అవసరమని ఉండి కేవీకే కార్యక్రమాల సమన్వయకర్త డాక్టరు డెబోరా మెస్సియానా అన్నారు. ప్రపంచ తేనెటీగల దినోత్సవం సందర్భంగా విజయరాయిలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో పండే చాలా పంటల ఫలదీకరణ తేనెటీగలపైనే ఆధారపడి ఉందన్నారు. విజయరాయి వరి పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కె.రామ్మోహనరావు మాట్లాడుతూ తేనెటీగల పెంపకం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. తేనెటీగల ఇతర ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉందన్నారు. తేనెటీగల విషం రూ.15 వేలు నుంచి రూ.20 వేలు వరకు ఉందన్నారు. కేవీకే శాస్త్రవేత్త జాకోబ్ మాట్లాడుతూ తేనెటీగల పెంపకం ద్వారా రైతులు ఏడాదికి రూ.7 లక్షలు వరకు సంపాదిస్తున్నారన్నారు. రైతులు వినియోగిస్తున్న విషపూరిత రసాయనాల వల్ల తేనెటీగల సంతతిపై ప్రభావం పడుతోందన్నారు. రైతులు సంప్రదాయబద్ధంగా పంటలు పండించాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కృష్ణాజీ, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విజయరాయి(పెదవేగి), న్యూస్‌టుడే: తేనె టీగల పెంపకం ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని ఖాదీ గ్రామీణ పరిశ్రమ కమిషన్ డివిజనల్ డైరెక్టరు ఆర్‌కె చౌదరి అన్నారు. పెదవేగి మండలం విజయరాయిలోని తేనెటీగల పెంపక కేంద్రంలో ప్రపంచ తేనెటీగల పెంపకం దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేనె టీగల పెంపకానికి కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను అమలుచేస్తుందన్నారు. చిన్న, పెద్ద పరిశ్రమలు ద్వారా వీటిని పెంచుతూ ఆదాయం పొందవచ్చన్నారు. నిరుద్యోగులు వీటి పెంపకంపై దృష్టి సారించి ఉపాధి పొందవచ్చన్నారు. ఆయా పథకాలు ఎలా పొందాలానే దానిపై వివరించారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు ఏజీ రావు, ఎఎస్ రావు, వీఎస్ రావు, రైతులు పాల్గొన్నారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మివిమ్యాక్స్2	గ్రీన్‌కార్డు
అంబిక లిటిల్	నిన్నుకోరి
అంబిక డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అంబికామినీ	ఆనబెన
సత్యనారాయణ మినీ	గౌతమ్‌నంద
సత్యనారాయణ	ఆనోంద బ్రహ్మ
సాయిబాలాజీ	జయజానకినయక
బాలాజీ	లై
క్రాంతి	నక్షత్రం

దెందులూరు

రాగి తీగలు చోరీ

పెదవేగి, కొప్పాక(పెదవేగి), న్యూస్‌టుడే: పెదవేగి మండలం కొప్పాకలో ఉండవల్లి రాంబాలు కౌలుకు చేస్తున్న పొలంలోని విద్యుత్తు పరివర్తకంలోని రాగి తీగలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని పెదవేగి పోలీసులు శనివారం తెలిపారు. ఈనెల 18న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వీటిని ఎత్తుకుపోయినట్లు ఏఈ వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారన్నారు.




ఏపూరు: రాష్ట్ర రహదారి ఛిద్రంగా మారిన దృశ్యాలు

రహదారి సొగసు చూడతరమా

☛ పెడన-విసన్నపేట రాష్ట్ర రహదారి దుస్థితి



అంతర్గత రహదారి దుస్థితి

ఏపూరు, అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: మండలంలోని ఏపూరు, అప్పనవీడు గ్రామాల పరిధిలోని పెడన-విసన్నపేట రహదారి ఛిద్రంగా మారి రెండు గ్రామాల ప్రజలకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తోంది. పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లా సరిహద్దుల్లో ఉన్న ఈ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఈ రహదారి విస్తరణ చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోక పోవడంతో ప్రజలకు నిత్యం ఇబ్బంది కరంగా మారింది. వర్షం వస్తే నీరు నిలిచిపోవడం, ఎండ కాస్తే నీరు ఎండి రహదారి మొత్తం దుమ్ము లేచి వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది. ఇరువైపులా డ్రెయినేజీలు పూడుకుపోవడంతో మురుగునీరు బయటకు వెళ్లకుండా రహదారులపైనే నిల్వ ఉంటోంది.

☛ రహదారి అడుగడుగునా గోతులు పడి వర్షం నీరు నిలుస్తోంది. రహదారికి ఇరువైపులా వ్యాపార సంస్థలు ఉంటంతో నీరు నిల్వ ఉండి వాహనాలు వెళ్లినప్పుడు నీరు చింది దుర్వాసన వస్తోంది.

☛ మురుగుపైనా కనీసం పంచాయతీ వారు బ్లీచింగ్ చల్లినా పాపాన లేకపోవడంతో దోమలు వ్యాపించి రోగాలబారిన పడుతున్నామని వ్యాపారస్థులు ఆరోపిస్తున్నారు.

☛ ఈ రహదారిలోనే పలు మద్యం దుకాణాలు ఉండటంతో అక్కడ ప్లాస్టిక్ గ్లాసులు, చెత్త వేయడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

☛ రహదారి విషయమై ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని, పారిశుధ్యాని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటామని ఏపూరు పంచాయతీ కార్యదర్శి నెహ్రూ తెలిపారు.

గ్రామ దర్శిని

పెదపాడు, న్యూస్‌టుడే:

ఏపూరు : స్థానిక నూజివీడు రోడ్డులో గల శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కావడంతో ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామునే స్వామిని ప్రత్యేకంగా అలంకరించి స్వామికి అర్చనలు, అభిషేకాలు, విశేష నామార్చనలు నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

దాసరిగూడెం : గ్రామంలోని శ్మశానవాటికకు దారి లేదని గ్రామస్థులు తెలిపారు. దాడి ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యకు స్పందించిన సర్పంచి పామర్తి రంగారావు మాట్లాడుతూ దారి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే:

గంగన్నగూడెం: నాగార్జున ఫెర్టిలైజర్స్, రుచిసోమా వారి సౌజన్యంతో గంగన్నగూడెంలో ఆయిల్‌పామ్ సాగులో ఇంటెన్సివ్ ప్రత్యేక తరహా ఎరువుల ప్రాముఖ్యంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందడంలో ఎరువుల ప్రాధాన్యంపై నాగార్జున ఫెర్టిలైజర్స్ శాస్త్రవేత్త పి.సాంబయ్య వివరించారు.

మల్కాపురం: మల్కాపురంలో ఫిల్టర్‌బెడ్లు సరిగా పనిచేయక తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిల్టర్‌బెడ్లు మరమ్మతులు చేసి తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్‌జంక్షన్

దుప్పట్లు, రగ్గులు పంపిణీ

తాళ్లమూడి, అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: అప్పనవీడులోని ఆశాజ్యోతి మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్‌జంక్షన్ సభ్యులు దుప్పట్లు, రగ్గులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మూల్పూరి సురేంద్రకుమార్ మాట్లాడుతూ మానసిక వికలాంగులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కోరారు. అనంతరం ఆయన 90 మంది విద్యార్థులకు దుప్పట్లు, రంగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కినేని శ్రీనివాసఫణీంద్ర, లయన్స్ సభ్యులు కలపాల రంగారావు, వల్లభనేని త్రివేది, పాఠశాల వ్యవస్థాపకుడు మరీదు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలిస్తున్న మీర్జాలీసాహెబ్

ప్రత్యేక అవసరార్థులను అక్కున చేర్చుకోవాలి

పెదవేగి, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వేరుగా చూడరాదని సహిత విద్య జిల్లా సమన్వయాధికారి షేక్ మీర్జాలీసాహెబ్ అన్నారు. పెదవేగిలోని ప్రాథమిక పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రతీ సోమవారం ఫిజియోథెరపీ చేయాలన్నారు. బడికి రాని 18 ఏళ్ల లోపు పిల్లలకు కూడా చేయాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల వారికి ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో, భవిత కేంద్రాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక బోధన వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. పిల్లలను పాఠశాలకు తీసుకురావడానికి తల్లిదండ్రులకు నిధులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఐఈ సహాయ సమన్వయాధికారి వీరభద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోపానం ముఖాముఖికి పోటెత్తిన అభ్యర్థులు

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరులోని మండల కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్వయం ఉపాధి సోపానం ముఖాముఖికి అభ్యర్థులు పోటెత్తారు. కొవ్వలి ఆంధ్రాబ్యాంకు పరిధిలోని పోతునూరు, ఉండ్రాజవరం, కేదవరం, దోసపాడు, కొవ్వలి గ్రామాలకు చెందిన వారు హాజరయ్యారు. ఈ బ్యాంకు పరిధిలో ఎస్సీలకు 22 యూనిట్లు, బీసీలకు 14 యూనిట్లు, కాపులకు 25 యూనిట్లు కేటాయించారు. దీంతో ఆయా గ్రామాలకు చెందిన వారు వందల సంఖ్యలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. శనివారం నిర్వహించిన ముఖాముఖికి 238 మంది హాజరయ్యారు. బయోమెట్రిక్ వేయడానికి నాలుగు ట్యాబ్‌లు ఏర్పాటు చేశారు. వాటిలో ఒకటే పనిచేయడంతో బయోమెట్రిక్ వేయడం కొంత ఆలస్యమైంది. ఎంపీపీ పప్పుల సుశీల, బ్యాంకు మేనేజరు వి.వి. జ్యోతిశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్ ముఖాముఖి నిర్వహించారు. అభ్యర్థులు ఏర్పాటు చేసే యూనిట్, అందులో అనుభవం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణాభివృద్ధి విస్తరణాధికారి జి.గంగన్న, కొవ్వలి కార్యదర్శి హరిప్రసాద్, దోసపాడు కార్యదర్శి శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బయోమెట్రిక్ వేయడానికి బారులుతీరిన అభ్యర్థులు

2005 నుంచి దరఖాస్తు చేస్తున్నా..



స్వయం ఉపాధి సోపానంలో రుణాలు పొందడానికి 2005 నుంచి వరుసగా మూడేళ్లు దరఖాస్తు చేశా. అయినా రుణం మంజూరు కాలేదు. ఈ ఏడాది మళ్లీ ముఖాముఖికి వచ్చాను. ఈ సారైనా రుణం వస్తుందో లేదో వేచి చూడాలి. వస్తుందన్న ఆశ లేదు. ఈసారి దరఖాస్తు ఖర్చు తగ్గింది. సిఫార్సులుంటేనే రుణాలు వస్తాయి. **- గొరిపర్తి ఏసురాజు, కొవ్వలి**

రూ. 25 వేలు ఇస్తామన్నారు...



2015లో టీ, టిఫిన్, మిల్క్‌పార్లర్ ఏర్పాటు చేయడానికి స్వయం ఉపాధి సోపానంలో దరఖాస్తు చేశా. రుణం మంజూరు కాలేదు. 2016లో తిరిగి తరఖాస్తు చేశారు. రూ.2 లక్షలకు దరఖాస్తు చేస్తే బ్యాంకు మేనేజరు రూ.25 వేలు ఇస్తామన్నారు. ఈ మొత్తం ఎటూ చాలదని.. పెంచమని కోరుతూ బీసీ కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగా. అయినా ఫలితం లేదు. ఈ మొత్తం చాలనందున రద్దుచేయాలని కోరాను. అదీ చేయలేదు. ఇప్పుడు ముఖాముఖికి వస్తే పాతది రద్దు కాలేదంటున్నారు. దీనితో ఈ ఏడాది కూడా రుణం అందే అవకాశాలు లేవు.

- బొండాన వెంకటేశ్వరరావు, కొవ్వలి

CLASSIFIEDS

AGRIBUSINESS

మా వద్ద మేలుజాతికి చెందిన ★ బేకు ★ ఎర్రచందనం ★ మలబారువేప ★ శ్రీగంధం మొక్కలు లభించును. ✆ 96188 93279, 85001 10456.

POULTRY

ANCARE Nutraceuticals. A Growing Organization in the line of Poultry feed Additives & Nutritional Products Business, Hiring Business Executives with experience in similar field for Hyderabad, Shadnagar, Karimnagar, Tanuku & Anaparthi. Cont: 98661 08778.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, 92900 97923, 92900 82542. www.mydemat.com

పార్టనర్స్ కావలెను. Rjy, Kkdలో మార్బుల్స్ (గ్రానైట్స్, శానిటరీ మరియు మాడ్యులర్ కిచెన్) వ్యాపారం నందు 10 లక్షలు ఆపైన పెట్టుబడి పెట్టగల వ్యాపార భాగస్వాములు కావలెను. ✆ 93932 99666, రాజమండ్రి.

పేపర్ ప్లేట్, పేపర్‌గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తాయారయిన వస్తువును మేమే కొంటాం. కొర్డుద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ✆ 99511 33331, భీమవరం.

BUILDING & CONSTRUCTION

మీ ఇంటిని మరియు ఏ ఇతర కట్టడాలైనా పూర్తి క్వాలిటీతో కట్టించబడును. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వబడును. ✆ 77805 69091, 97034 19192.

EDUCATION

D.Ed సీట్లు కలవు Last Chance D.Ed పాత బ్యాచ్ మేనేజ్మెంట్ సీట్లు కలవు. అతి తక్కువ (కన్వీనర్ ఫీజు), వివరాలకు: M.V.R. మాంటిస్సోరి D.Ed కాలేజ్, తాడేపల్లిగూడెం, అత్తిలి: కాంటాక్ట్ నెంబర్స్ 94410 92044, 99086 60445.

HEALTH CARE

SKIN

గోదావరి స్కిన్ హాస్పటల్ డా॥ కృష్ణబాబు, MD. వర్మ, సెక్స్, ఎయిడ్స్ క్రానిక్ పుండ్లు, (అల్సర్స్) వ్యాధి నిపుణులు. నేషనల్ గోల్డ్ మెడలిస్ట్. RR పేట, ఏలూరు. ✆ 93983 11026.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
80085 97609
80080 12494

HOME NEEDS

PEST CONTROL

చెదలు నివారణ ★ శ్రీ శివసాయి పెస్ట్ కంట్రోల్ ★ చెదలకు 5సం॥లు బల్లులు, బొద్దింకలు, దోమలు 6నెలలు ★ వాసనలేని, మరకలు పడని కెమికల్స్ ✆ 95050 21757, 97046 07057

సాయిబాలాజీ పెస్ట్‌కంట్రోల్ 20 సం॥ అనుభవంతో 6 సం॥ గ్యా॥ వాసనలేని, మరకలు పడని ISI కెమికల్స్ ★ అతితక్కువ ఖర్చుతో. ✆ 98668 92968, 89853 51383.

REAL ESTATE

PLOT FOR SALE

ఏలూరు, బావిశెట్టివారిపేట, 2వ లైన్, పెద్దరోడ్కు దగ్గర E/W & N/S పేస్ రోడ్డుగల 1180 గ॥ (ఓల్డ్‌లైన్ మిల్ స్థలం) మొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. ✆ 92900 97923, 92900 82542.

ఏలూరులో బోయిన్ కాన్వెంట్ వెనుక ఆదర్శనగర్‌లో 4వ లైన్ నందు తూ॥పే॥ 104 గజా॥ స్థలం అమ్మబడును. కొలతలు పొడవు 38.4, వెడల్పు 24.4. ✆ 99855 43903.

హాట్ ప్రాపర్టీ ఏలేటిపాడు, ఆరగవరం మండలం, ప్లాస్టిక్ ప్యాక్టరీ దగ్గరలో మెయిన్‌రోడ్డుకు ఆనుకుని ఉన్న 90 సెంట్ల ల్యాండు అమ్మబడును. సెంటు 1లక్ష 40 వేలు. Negotiable. ✆ 8686662789

SECONDS SALE

పాతబిల్డింగులు, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగులగొట్టి స్థలంగా చేసి ఇవ్వబడును & దర్వాజాలు, కిటికీలు విడిగా కలవు, ఐరన్ కొనబడును. ✆ 93464 08993.

బుజ్జి ఫ్లెక్స్ ప్రింటింగ్ - తణుకు 2 కంప్యూటర్స్, ఫర్నీచర్ A/c ఫ్లెక్సీమిషన్ మెటీరియల్‌తో సహా సరసమైన ధరకు అమ్మబడును. కాంటాక్ట్ సెల్: 76808 86779.

JOBS

Required Marketing Agents & Collection Agents for 2 Wheelers Loans. 76808 81705.

Wanted Sales Manager & Field Officers for Reputed Ice Cream Mfrs. in AP, Min 6 Months Exp. Attractive Salary + Incentives. ✆ 98485 59660.

కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్. ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం బ్రాంచీల నందు పనిచేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, టీం లీడర్స్, కలెక్షన్ ఆఫీసర్స్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ✆ 98854 44617, 96523 21155.

ఏలూరులో ప్రముఖ కొరియర్ సంస్థనందు పనిచేయుటకు "డెలివరీ బాయ్స్" కావలెను. ★ Siva. ✆ 80080 05434, 79816 13862.

ఆర్జెంట్: ఆంధ్రా కర్రీస్, బిర్యాని మాస్టార్ కిచెన్ స్టాఫ్ ప్రముఖ రెస్టారెంట్‌కు కావలెను. మంచి జీతం, భోజనం, రూమ్ కలదు. 7989237433/ 8867653159.

ల్యాబ్ టెక్నీషియన్స్, స్టాఫ్ నర్స్ ANM కావలెను. భాస్కర్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ వెంకటేశ్వర స్వామి గుడి రోడ్డు R.R. పేట, ఏలూరు-2. ✆ 95537 33997.

AGRIBUSINESS

పశువులకు, చేపలకు, ఈము పక్షులకు, నాణ్యమైన స్వచ్ఛమైన ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ ప్రత్తి గింజల చెక్క అమ్మబడును. రామచంద్ర ఆయిల్ & ఆగ్రో ప్రొడక్ట్స్, చేబ్రోలు. ✆ 92465 24659.

రైతుమిత్రులకు శుభవార్త! రెగ్యులర్ పంటలువేసి చేతులు కాల్చుకునేకంటే అలోవెరా (కలబంద) సాగుతో అధిక లాభాన్ని పొందండి. పంట మేమే కొంటాం. ✆ 9491112639.

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గానిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

SEEDS

సూపర్ నేపియర్ పశుగ్రాసము విత్తనం కర్ర అధిక పాల దిగుబడి, అధిక పశుగ్రాస ఉత్పత్తి ఇవ్వగలది అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 94403 43171.

AUTOMOTIVE

Scorpio 2004 (M) 82000 K.M Silver Colour Good Running Condtion, Sealed Tyres. Contact: Anil Kumar Ph: 9849482326

మీ కారు అమ్మాలనుకుంటున్నారా అయితే దానికి సరైన ధర ఇవ్వగలము మరియు ఎక్ఛేంజ్ కూడా చేస్తాము. మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా ✆ 9866319454

VEHICLES FOR SALE

2011 Mahindra Verito D6, 2013 Mahindra XUV 500 W8 For Sale In Very Good Condition. Interested Call: 98489 86864.

రవితేజ కార్స్. 12 వెర్నా SX, 12 ఫోర్డ్ ఫీగో, 11 i20, 10 హోండా సిటీ, 10 i10, 10 ఇయాన్ కార్లు అమ్మకం. TVS ఫైనాన్స్ సౌకర్యం. రాజమండ్రి, ✆ 99126 36701.

2014 సంవత్సరం అన్ని కాగితములు ఫోర్వీలో గలవి అప్టిక్ ఆటో మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్నది ఏలూరులో అమ్మకమునకు కలదు. సంప్ర॥ 99121 37057.

2011 మోడల్ టవేరా (9+1) టూరిస్ట్ క్యాబ్ A/c కారు మంచి రన్నింగ్ కండీషన్‌తో అమ్మకం. ✆ 91775 95999.

AUTO FINANCE

HDFC Bank Car Loans Up to 100% on New & Used. Takeover from other Banks with Extra Cash Loan upto 7.5 Lacs. ✆ 9246614192.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

చేపల మేతల కొరకు డీలర్స్ కావలెను. DOB ప్లవర్స్ సువర్ణ అవకాశం. 20% తో DOB కి ఆల్టర్నెట్ (20% అధికమైన) ప్రొడక్ట్ కొరకు. ✆ 70936 73914, 73964 44432.

అల్కలైన్ వాటర్ ప్యూరిఫైడ్ డిస్ట్రిబ్యూటర్స్ AP లో కావలెను. జిల్లా స్థాయి డిస్ట్రిబ్యూటర్స్ ఎంపిక ఈ నెల 20న విజయవాడలో జరుగును. ఆసక్తి కలిగిన వారు సంప్ర॥ 7331125333

ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రముఖ ఇంజిన్ ఆయిల్ కంపెనీకి తగిన ఆర్థిక స్తోమత మరియు నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్లు ఏరియావారిగా డీలర్లు కావలెను. సెల్: 99126 78766.

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

పాతవి కొనబడును, హైడ్రాలిక్ మెషిన్స్, జంక్షన్ బాక్సులు తయారుచేయు మెషిన్స్, బఫ్ ప్లేట్ మెషిన్స్ అన్నిరకాల మెషిన్స్ కొనుటకు/ అమ్ముటకు సంప్ర॥ ✆ 99856 78587.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా పట్టు, నైటీస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చుడీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బ్యాటరీ, పేపర్‌ప్లేట్స్ క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజెస్ 8510998157/ 315

సువర్ణావకాశం!! మీకు నచ్చిన పెట్టుబడితో డైలీ ప్రోఫిట్ పొందండి. Visit: www.dellighttradings.net ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే. సంప్ర॥ రాజమండ్రి, ✆ 87907 52331.

శ్రీ లక్ష్మీగణపతి కుటీరపరిశ్రమ. మావద్ద ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు హైడ్రాలిక్ & హ్యాండ్ మౌల్డింగ్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. Rjy, ✆ 99487 76472.(నో చార్జెస్)

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందల పైగా సంక్షిప్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంకులోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

తక్కువ పెట్టుబడితో ఇంటి వద్ద ఉండి ఫినాయిల్, టాయిలెట్ క్లీనర్, రూమ్ ఫ్రెషనర్, క్యాండిల్, వాషింగ్ పౌడర్ & ఆరోగ్య హెయిర్ క్లీనింగ్ ప్రొడక్ట్స్ తయారుచేసే ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చు. ✆ 82475 77117.

SMD బజార్ ఆఫర్: 1000 రూ॥తో మా సెల్ రీచార్జ్ యాప్ ద్వారా రీచార్జ్ చేసి & క్యాష్ కస్టమర్లని మారి జీవితాంతం 1+1 ఆఫర్, అధిక ఆదాయం. డీలర్లకి 14% మనీ బ్యాక్. ✆ 91824 96336, Rjy.

SERVICE

స్కూల్స్ కాలేజీలు, ఆఫీసుల చేతిరాత రికార్డ్స్ రాయించబడును. Contact: 88862 78811.

PUMPS

రిలయన్స్ H.D.P.E. రెల్ పైప్

♦ Reliance industries వారి నాణ్యమైన ఉత్పాదన
♦ H.D.P.E. పైపుల తయారీలో ఆధునికమైన XFLO సాంకేతికత కలిగిన ఏకైక పైపు.
♦ డీలర్లకు మన్నిక, కరెంట్ 30% వరకు ఆదా
♦ మీ సబ్‌మెర్సిబుల్ పంపులకు, పరిశ్రమలకు, మున్సిపాలిటీ మరియు పంచాయతీ పంపు కనెక్షన్లకు Reliance వారి Relpipe XFLO HDPE పైపే వాడండి.

భారత్ ఇంజనీరింగ్ కంపెనీ, ఏలూరు
Ph: 222169, Cell: 93933 33169
బ్రాంచ: చింతలపూడి, సెల్: 94407 23456

WATER PROOFING

100% త్రిపుర Leak Lock works L & T GMR టెక్నీషియన్స్‌చే బాత్‌రూమ్ లీక్స్, వాటర్ ట్యాంక్స్, స్లాబ్ లీక్స్, సెల్లార్స్ చెమ్మలు రాకుండా అన్ని రకముల లీకేజీలు చేయబడును.

ఇనుప గ్రిల్స్, ఐరన్ గేట్లు తుప్పుపట్టకుండా ఫైబర్‌బాండ్ వేయబడును. ✆ 90001 00578.

EDUCATION

Direct One Sitting 10th Class, Inter, B.Ed, MBA (Ent) B.Com, B.Sc, MA, M.Com (Dis), 100% Pass Visakhapatnam. ✆ 70328 36573.

ITI అడ్మిషన్లు జరుగుచున్నవి. ట్రేడులు: ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ విద్యార్హత: 10th పాస్, ఇంటర్ ఫెయిల్ వారికి కూడా అవకాశం * SC, ST, BC మరియు OC (EBC) విద్యార్థులకు ఏవిధమైన ఫీజులు లేవు. ✆ 89857 31257.

SPOKEN ENGLISH

Tantra Institute of English learning & Communication. Cont: 08816 - 239733, 95539 37265.

COACHING CENTRES

Tantra Law Acadamy of FERS Practical Training to Budding Lawyres. Cont: 08816 239733, 95539 37265.

DISTANCE EDUCATION

ONE SITTING: Year wise 10th, Inter, Degree/PG, B.A., B.Com, B.Sc., M.A, M.Com, M.Sc., MBA, Diploma, B-Tech, Lotus, Jrg ✆ 91105 66764, 94417 60820.

JOB TRAINING

నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత కంప్యూటర్ కోర్స్‌లో (Hardware / Animation)లో శిక్షణ ఇచ్చి, వసతి & ఉపాధి కల్పించును. ✆ 7337333631, 9177102555.

HEALTH CARE

మీ ఇంట్లో త్రాగుడు బానిసైన వారు ఉన్నారా? త్రాగేవారికి తెలియకుండా త్రాగుడు గ్యారంటీగా మాన్పించవచ్చు. ఈ మందుతో వేలాదిమంది త్రాగుడు మానేశారు. సంప్ర: 96660 70552, 96664 91238.

HOME NEEDS

MOSQUTTO SCREENS

దోమలు రాకుండా అల్యూమినియం ఫ్రేమ్‌తో S.S.మెష్‌తో డోర్స్ & విండోస్, వాల్ పేపర్స్ అన్నిరకాల బ్లైండ్స్ చేయబడును. Cell: 98668 33457, Rjy.

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★ 25 సం. అనుభవం, 5 సం. గ్యారంటీ ★ వాసనలేని ★ మరకలుపడని బేయర్ కెమికల్స్‌తో చెదలు ★ బొద్దింకలు నివారణ. ✆ 94940 02285/ 99516 07504.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అద్భుతంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. ఫోన్‌పేమెంట్కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ సాక్ ఇండియా గ్రూప్ ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ సర్వీస్. చివరి దశలో ఉన్న పేషెంట్లను మా హోమ్‌లో జాయినింగ్ లేదా అటెండర్లను మీ ఇంటికి పంపబడును. రాజమండ్రి. ✆ 7730 888 377.

చేయూత హోంకేర్ & ఓల్డేజ్ హోమ్. వృద్ధులకు, మంచాన వున్న వార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్లతో సేవలు. & మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 89779 27555, 94936 36855.

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్విస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

కనకదుర్గ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్విస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96402 82233, 97054 72233.

రామకృష్ణ ఓల్డేజ్ హోం& హోంకేర్ సర్విస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95420 85588,95423 05588.

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్విస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్విస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

భీమవరం పరిసర ప్రాంతములలో ఇల్లు, స్థలం, పొలం, ప్లాట్, చెరువులు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించండి. సతీష్: 77023 75240.

A.P.రాజధాని, రైతులకు, పూలింగ్‌లో ఇచ్చిన ప్లాట్లు గ॥ 9000/- కమర్షియల్ గ॥ 12,200/- రాజధానికి 5kmలో గ॥5000/- మంగళగిరిలో గ॥15000/-. ✆ 93939 30419.

FLAT FOR SALE

రాజధానికి ఏరియాలో N.H.5 ప్రక్కన I.T.HUB, హ్యాపీలాండ్‌కి అతి సమీపంలో 2BHK, 3BHK అన్ని వసతులతో కలిగిన డీలక్స్ ఫ్లాట్స్ కలవు. ✆ 93930 64363

ఏలూరు శాంతినగర్ 4వ రోడ్డులో చైతన్య టెక్నో స్కూల్ ప్రక్కన తూర్పు, ఉత్తరం గుమ్మాలు ఫస్ట్‌ఫ్లోర్ 2BHK, 3BHK గృహప్రవేశమునకు సిద్ధంగా అతి తక్కువ ధరల్లో కలవు. ✆ 98493 47829.

ఏలూరు తూర్పు వీధి చైతన్య టెక్నోస్కూల్ ప్రక్కన తూర్పు, ఉత్తరం సైటులో తూర్పు గుమ్మంతో 2BHK గృహప్రవేశమునకు సిద్ధంగా అతి తక్కువ ధరల్లో కలవు. ✆ 98493 47829.

ఏలూరు- శ్రీరామ్‌నగర్ 6వ రోడ్‌లో 1050 sft 2 BHK ఫ్లాట్స్ కబోర్డ్స్, POP, వాల్‌కేట్ వంటి మరెన్నో టాప్ క్లాస్ ఎమినిటీస్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి. 94906 61442.

తణుకు హౌసింగ్‌బోర్డ్ కాలనీలో శ్రీ సత్యసాయి ఓల్డేజ్‌హోమ్ దగ్గర అన్ని వసతులతో కూడిన పడమర ఫేసింగ్ డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ అమ్మకము కలదు. సంప్ర॥ 96400 30164.

ఏలూరు సత్రంపాడు ITI కాలేజ్ దగ్గర అన్నివసతులతో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న ఫుల్లీ ఫర్నిష్డ్ 3BHK ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో కలవు, ✆ 78937 91239.

తాడేపల్లిగూడెం మహలక్ష్మినగర్- 1 ఉప్పలపాటివారి 2 BHK & 3 BHK తూర్పుముఖం గల ఫ్లాట్లు గృహ ప్రవేశానికి సిద్ధంగా అమ్మకానికి కలవు. Cell: 9912343702.

తణుకు- N.S.C. బోస్ రోడ్‌లో G.K. టవర్స్ నందు ఫుల్ ఫర్నిచర్స్‌తో 2 BHK వెస్ట్ ఫేసింగ్ గల ఫ్లాట్ అమ్మబడును. సంప్ర॥ 86868 69036, 88863 57898.

1 లక్షకే తూ॥పే 2 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఎవరికైనా!!! ✆ 93937 22222, 93942 36699.

మంగళగిరి - తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని ఆధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

ఏలూరు కట్ట సుబ్బారావు తోట మోహన్‌బాబా గుడి రోడ్డులో పాలధాను రెసిడెన్సి నందు తూర్పు, ఉత్తరం కార్నర్ 3BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 98481 37157, 91777 47788.

గజం: 4500/-లకే DTCP అప్రూవల్ లేఅవుట్ ఏలూరు- చింతలపూడి మెయిన్‌రోడ్ ఆనుకొని బాలాజీనగర్‌లో అన్నివసతులతో ప్లాట్లు అమ్మకం. కొన్ని మాత్రమే! ✆ 91540 49111.

తణుకు లిఖితసాయిరామ్ రెసిడెన్సీ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫ్లాట్స్ (1050,900,1200) గల ఫ్లాట్స్ అమ్మకం. ✆ 91601 52999.

ఏలూరు R.R. పేట P.V.R. రెసిడెన్సీ నందు 1st ఫ్లోర్‌లో తూర్పు ఫేసింగ్ 3 BHK ఫ్లాట్ అన్నివసతులతో అమ్మబడును. సంప్ర॥ 77300 51777.

భీమవరం నర్సయ్య అగ్రహారం అలకనంద హైట్స్ నందు గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ అమ్మబడును. సంప్ర॥ 94909 10629.

రాజమండ్రి, RTO ఆఫీస్ దగ్గర SB మోటార్స్ వెనుక గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 3BHK E/F లగ్జరీ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సెల్: 92467 83399.

పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, వాడపల్లి గ్రామంలో ఫ్లాట్ అమ్మకమునకు కలదు. Contact Cell: 95810 55494, 95537 46222.

తణుకు- వాణీబ్యాంక్ ఎదురుగా సుప్రీంయ టవర్స్ నందు 4th ఫ్లోర్ 1105 Sft తూ॥పే॥ ఫ్లాట్ (కార్ పార్కింగ్, టేకు కబోర్డ్, లిఫ్ట్) అమ్మకం. ✆ 80085 97991.

26 లక్షలకే ఏలూరు- పత్తేబాద సెంటర్‌లో తూర్పుఫేస్ 2BHK కొత్త ఫ్లాట్ 5th ఫ్లోర్‌లో అమ్మకమునకు కలవు. సంప్ర॥ 94409 43939.

FLAT FOR SALE
ఏలూరు, మిని బైపాస్ ఎదురుగా గల పోస్టల్ కాలనీ చివర, విజయ గార్డెన్స్ నందు ద్వారకా పెరల్స్ అపార్ట్‌మెంట్ నందు లగ్జరీగా కట్టిన 3 BHK ఫ్లాట్లు అమ్మకం.
❖ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయి ❖
Ph: 98665 11121

HOUSE FOR SALE

26 లక్షల నుండి 45 లక్షల వరకు గల 2 బెడ్‌రూమ్స్ ఇండిపెండెంట్ బిల్డింగ్స్, ఏలూరులో అమ్మకానికి కలవు. సంప్రదించండి. ✆ 9347532044, 9908610539

తణుకు- ఉండ్రాజవరం బైపాస్ జంక్షన్ దగ్గర 4వ వార్డు టేకి వారి వీధిలో 230 చ॥గ॥లో వున్న తూ॥పే॥ 2BHK బిల్డింగ్స్-2 అమ్మకం. కాంటాక్ట్ సెల్: 94929 71987.

చాటపర్రు గ్రామం, బాబూఖాన్ గూడెంలో నాలుగువైపుల ప్రహరీ గోడ, ఓవర్‌హెడ్ ట్యాంక్, పైపులైన్లు, మోటారు, అన్నీ శానిటరీ ఫిట్టింగులతో 1300 ఫీట్ ఏరియాలో నూతనంగా నిర్మించబడిన నివాస భవనం అమ్మబడును. ఆసక్తిగలవారు వివరాలకై 9848087078 పై సంప్రదించండి

RJY-3 Km బస్టాండ్ నుండి పిడింగొయ్యి రోడ్డులో నూతనంగా నిర్మించిన 184 చ॥గ॥ 2 BHK, E/F ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకమునకు కలవు. సెల్: 98855 66143/ 98496 08987.

భీమవరం దగ్గరలో పాలకోడేరు మండలం ఆఫీసు ఎదురుగా అన్ని వసతులు కలిగిన కొత్త బిల్డింగ్ అమ్మబడును. వివరాలకు ✆ 94401 31093, 95058 79994.

కొవ్వూరు- నందమూరు రోడ్డులో MLA గారి ఇంటి దగ్గర తూర్పు ఫేసింగ్ 130 చ॥గ॥ స్థలంలో డాబా ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 76809 88709.

ఏలూరు- శనివారపుపేట హైస్కూల్ దగ్గర 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ మీకు నచ్చిన విధంగా నిర్మించి అమ్మబడును. ★ 2 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి అమ్మకం. ✆ 98496 89196. సంప్ర॥ 91334 70931.

LAND FOR SALE

అన్నిరకాల ల్యాండ్స్, అగ్రికల్చరల్, కమర్షియల్, ఇండస్ట్రియల్ మరియు ఆక్వా చెరువులు మొదలైన ప్రోపర్టీస్ కొనాలన్నా/ అమ్మాలన్నా (A.P & HYD) సంప్రః ✆ 9063399660/1.

గొల్లలకోడేరు SS ఎస్టేట్స్ నందు ప్లాట్స్ 46-47 అమ్మకం. ప॥పే॥ 7 సెంట్లు 5 అడుగులు, బొండు ఇసుక పూడికతో, వాటర్, కరెంటు సౌకర్యం, ✆ 91777 31719.

ఏలూరు, నూజివీడు, చింతలపూడి మధ్యగల లోపూడి గ్రామంలో 80 అ॥ రోడ్ ఫేసింగ్ 7 ఎకరాల మామిడి తోట అమ్మకం. 2 బోర్లు కలవు, ఎకరం 16 లక్షలు. ✆ 70326 95707.

ప్రకాశరావుపాలెం (1/2 KM) - నల్లజర్ల రోడ్‌లో Main రోడ్డు 50 గజాల దూరంలో గవర్నమెంట్ ఫుంతకు ఆనుకొని 1 ఎకరం & వెంకట్రామన్నగూడెం బస్‌స్టాప్‌కు ఎదురుగా 4 సెంట్లు ప్లాట్ అమ్మకం. 91545 86777.

రాజధాని అమరావతికి 9 KM దూరంలో మెయిన్‌రోడ్డు ప్రక్కన మునగోడు దగ్గర కలిపి 1-50 సెంట్లు భూమి మొత్తంగా కలిపి 60 లక్షలు అమ్మబడును. ✆ 99492 84105.

గోరేపట్నం నుండి చెరుకుమిల్లి తారు రోడ్డు ఫేసింగ్ 2 ఎకరములు 8 సెంట్లు తూర్పు ఫేసింగ్ పొలం కోళ్ళ ఫారాలకు అనువైనది వెంటనే అమ్మకం. సంప్రః 94912 91657.

PLOT FOR SALE

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్రః 92464 60822.

తాడేపల్లిగూడెం H.B. కాలనీలో 114 చ॥గ॥ స్థలం అమ్మకం కలదు. Opp. మాంటిస్సోరి స్కూల్. నో బ్రోకర్స్, పశ్చిమ గోదావరి. 9494953514 / 9030164780.

ఏలూరు - చాటపర్రు రోడ్డులో, 2వ రోడ్డు గంగానమ్మ గుడి దగ్గర 634 గ॥ తూర్పు ఫేస్ స్థలం అమ్మకానికి కలదు. సంప్రః 98490 82021, 95053 06909.

రాజమండ్రి అతిదగ్గరలో నామవరం ఊరిని ఆనుకొని DTCP అప్రూవ్డ్ అన్ని ఫేసింగ్‌ల ప్లాట్స్ అమ్మకం. పొలంపై ఫైనాన్స్ సౌకర్యం కలదు. ✆ 76600 54949, 83414 22111.

ఏలూరు పడమర వీధి బైబిల్ టవర్స్ వెనుక వెస్ట్ ఫేసింగ్ గల 192 చ॥గ॥ ఖాళీ స్థలం అమ్మకము కలదు. ✆ 77308 29214, 98489 61212.

నరసాపురంనకు 6 కి॥మీ॥ దూరంలో తారురోడ్డుకి ఆనుకొని 15 సం॥ల వయస్సు గల 40 సెంట్ల మామిడితోట (సెంటు లక్షన్నర) అమ్మకమునకు కలదు. ✆ 90148 85336.

AP రాజధాని హాయ్‌ల్యాండ్ వెనుక NH 5 రోడ్‌కి ఇరువైపుల 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటి "శ్రీసిటీ" లేఅవుట్‌లో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్ బ్యాంకులోన్ సౌకర్యంతోకలవు. సంప్ర. 92999 96160

జనచైతన్య, పెద్దంబర్‌పేట, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, తారామతిపేట, హైదరాబాద్ చుట్టుపక్కల ప్లాట్లు కొనబడును. 9247446108 B.N.Rao.

దసరా బంపర్ ఆఫర్.. రాయల్ ఇన్ఫిల్ విశాఖలో 6 లైన్స్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుకి అతిదగ్గరలో 167 చ॥గ॥ ఉడా ప్లాట్ కొనండి. బహుమతి పొందండి. ✆ 9948614555 / 9848689986.

ఏలూరు- తంగెళ్ళమూడి 50వ డివిజన్ ఉమాగార్ నందు 192 చ॥గ॥ల్లో గల 4 పోర్షన్ల బిల్డింగ్ అమ్మకం. వివరాలకు సంప్రః ✆ 73961 21580, 98488 38212.

ఏలూరు గవరవరం చైతన్య టెక్నోస్కూలు ఎదురుగా ఈస్ట్ ఫేస్ గల 208 చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రః 78428 12612.

నల్లజర్ల మం॥ అనంతపల్లి గ్రామంలో శివాలయం రోడ్‌లో ప॥పే॥ మేడలో ఉత్తరం వైపు సగభాగం మరియు తూ॥పే॥ 2 సెంట్ల స్థలం అమ్మకం. సంప్రః 94927 22680.

కొవ్వూరు మండలం, కొత్తనందమూరు చివర Idea టవర్ పక్కన 146 చ॥గ॥ S/F స్థలం అమ్మకమునకు కలదు. Cont. Cell: 77310 61453, 99084 72114.

భీమవరం మున్సిపాలిటీ పరిధిలో బైపాస్ బ్రిడ్జి ప్రక్కన (డా॥ బి.వి. రాజు విగ్రహం) 15 సెంట్లు స్థలం అమ్మకమునకు కలదు. సెంటు 5 లక్షలు. ✆ 92913 53078/ 89191 71607.

హైదరాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటీ, స్టార్‌సిటీ, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049/ 9394897637.

బాగ్‌హయత్‌నగర్, మునగనూర్ కోహెడ, కుంట్లూరు, పసుమాములు, తారామతిపేట అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు కొనబడును. 9848975789/ 9182402290.

రాజమండ్రి దగ్గర పాలచర్ల SVL లే-అవుట్‌లో W/F 2 స్థలాలు 300 చ॥గ॥లు & కోలమూరు- రాయుడుపాకలు రోడ్‌లో W/F 318 చ॥గ॥లు స్థలం అమ్మకము. ✆ 93979 14891.

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ఎక్కడ ప్లాట్లు ఉన్నా కబ్జాల నుండి పరిరక్షించబడును. మరియు కొనబడును. లైఫ్‌లైన్ ✆ 99661 97111.

తాడేపల్లిగూడెం కడకట్ల ఇండేన్ గ్యాస్ కంపెనీ వద్ద 237 చ॥గ॥ సౌత్ ఫేసింగ్ స్థలం అమ్మబడును. సంప్రః 90301 56164.

తాడేపల్లిగూడెం దగ్గరలో KN రోడ్ ప్రక్కన 2600 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సెల్: 99085 27427.

భీమవరం బైపాస్ రోడ్డుకు సమీపంలో 1100 చ॥గ॥ ఏకమొత్తంగా గాని విడివిడిగా గాని అమ్మబడును. 99125 27248.

ఏలూరు-సత్రంపాడు సీతారాంపురం ఊరిలో (Opp: ప్యాసీ షాప్) మెయిన్‌రోడ్డు ప్రక్కన 2వ ప్లాట్ 200 గ॥ పడమర ఫేస్ స్థలం అమ్మబడును. గజం: 3500/-. ✆ 92462 17749.

ఏలూరు చింతలపూడి రోడ్డు కాంక్రీకగూడెం సెంటర్ రాజరాజేశ్వరి నగర్ ఆనుకొని (36x60) 243 గ॥ వెస్ట్‌ఫేస్ గజం: 11,000/- & RTO ఆఫీసు దగ్గరలో (36x50) వెస్ట్‌ఫేస్ 200 గ॥, గజం: 9,500/- స్థలాలు అమ్మకానికి కలవు. ✆ 94401 24586, 89858 18200.

అమరావతి - విజయవాడ రహదారిలో మద్దూరు గ్రామ కంకకంలో ఇన్నర్‌రింగ్ రోడ్‌ను ఆనుకొని, పూలింగ్ ల్యాండ్, సచివాలయానికి అతి దగ్గరలో CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. 98481 84569.

ఏలూరు తంగెళ్ళమూడి క్రాంతినగర్‌లో 165 చ॥గ॥ దక్షిణం, పడమర వైపు రోడ్లుగల స్థలము అమ్మబడును. సెల్: 77806 08816, 98485 33799.

భీమవరం విస్సాకోడేరు గ్రామం నందు వెంకటేశ్వర జయలక్ష్మి రైస్‌మిల్లు ప్రక్కన తూర్పు ముఖముగల 4 సెంట్ల 6 గజాల స్థలము అమ్మకమునకు కలదు. ✆ 99666 32397.

ఏలూరు తంగెళ్ళమూడి మావయ్య గారి తోటలో తూర్పుఫేస్ గల 352 చ॥గ॥ స్థలం అమ్మబడును. సెల్: 90008 22846, 73825 81451.

ఏలూరు అశోక్‌నగర్ బ్రిడ్జి దగ్గర తూర్పు పే॥ 100 గ॥ శాంతినగర్ 5వ రోడ్ 300 గ॥, క్రాంతినగర్‌లో ప్లాట్లు అమ్మకము ✆ 77990 45867, 90599 38496.

SHOP FOR SALE

ఏలూరు-1 టౌన్‌లో శ్రీ కనకదుర్గ ఫ్లాట్ సెంటర్ షాపు అమ్మకమునకు కలదు. వెంటనే సంప్రదించండి సెల్ నెంబర్: 94405 41566.

షాపు అమ్మకమునకు కలదు
తణుకు నరేంద్ర సెంటర్‌లో రుద్రరాజు గారి వీధిలో పడమర ఫేసింగ్ గల 10 1/2 బై 23 అడుగుల గల షాపు అమ్మబడును.
సంప్ర: 94409 33645



ఏలూరు- న్యూఅశోక్ నగర్‌లో సూర్య అపార్ట్‌మెంట్ ప్రక్కన దేవి బిల్డింగ్‌లో 1st ఫ్లోర్ 2 బెడ్‌రూమ్ ఫుల్లీ ఫర్నీషుడ్ ఈస్ట్‌ఫేస్‌డ అద్దెకు కలదు. ✆ 98854 09058.

ఏలూరు సత్రంపాడు మండవ వారి వీధి సిద్ధార్థ స్కూల్ ఎదురుగా మండవ టవర్స్‌లో 3BHK ఫ్లాట్ అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 94937 42370.

భీమవరం శ్రీరాంపురం ప్రశాంతినగర్ రోడ్ నెం: 3 డోర్ నెం: 27/3-68/7 3BHK మరియు సింగిల్ రూం అన్నివసతులతో అద్దెకు. సంప్ర: 86396 28686.

నిడదవోలులో శ్రీరామమూర్తి గారి హాస్పటల్ ఎదురుగా ఉన్న కాంప్లెక్సు ఉన్న కాంప్లెక్స్ నందు పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. ✆ 94401 04515.

తణుకు- శీనవారి వీధిలో గుజరాత్ స్కూలు దగ్గర ఇండిపెండెంట్ బిల్డింగ్ 1వ ఫ్లోర్ 1200 sft 2 BHK A/C, ఫ్యాన్, లైట్స్ కబోర్డ్స్‌తో అద్దెకు కలదు. కాంటాక్ట్ సెల్: 97018 56245.

COMMERCIAL

మంగళి షాపులు (సెలూన్) రెండు ఏలూరు 1, 2 టౌన్‌లలో రన్నింగ్‌లో ఉన్న ఫర్నీచర్స్‌తో సహా ఉన్నవి ఉన్నట్టుగా అద్దెకి ఇవ్వబడును. Con: 78937 66903.

నిడదవోలులో గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డు రేణు స్టూడియో ప్రక్కన షాపు అద్దెకు కలదు. Cont: 98668 24703, 84999 92355.

ఏలూరు పాత బస్టాండు దగ్గర హైవేకు అతిదగ్గరలో బడేటివారి వీధినందు తూర్పు, దక్షిణం ఫేసింగ్‌గల బిల్డింగ్ నందు 1st ఫ్లోర్ సు. 5000 S.Ft. పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు. సంప్రః ✆ 98481 63242.

రాయలం గాంధీ బొమ్మలు ఎదురుగా శివాలయం వీధిలో రెండు షాపులు అద్దెకు ఇవ్వబడును. సంప్రః 90322 40207, 92474 85018.

ఏలూరు- N.R. పేట - ఫైర్‌స్టేషన్ సెంటర్ (9X27 అ॥) గల షాపు కార్పొరేట్ కంపెనీస్, ఇన్సూరెన్స్ ఆఫీసులకు కార్ పార్కింగ్ గలది అద్దెకు కలదు. ✆ 98486 11744.

గొడౌన్ అద్దెకు
దేవరపల్లి మండలంలో NH-5 కి దగ్గరలో 3000 చ॥గ॥ గొడౌన్ 25 H.P ఇండస్ట్రియల్ సౌకర్యంతో అద్దెకు కలదు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, కమర్షియల్ స్టాక్ గొడౌన్స్‌కు అనువైనది.
Contact: 99082 98396, 91542 22522



Amazin-G Opportunity. Wanted Immediately Business Development Executives with 1-2yrs of Exp to work on E-Commerce. Good Communication Skills, 2 Wheeler & Smartphone are must. Sal: 15,000+ Incentives. connect@countonservices.com. ✆ 8095171110.

Female Customer Care Executive Age: below 40 Yrs Min Inter/ Degree. Salary best in the Industry. ✆ 99899 97766, 93939 97766.

Wanted Managers with Experience in Recoveries for Banks. Mail: kishoregopalss@gmail.com ✆ 90306 20000 (10 to 6 pm).

Eurth Tech Tronics Company Requires (Fresher & Experienced) Marketing & Sales Executives. Qly: MBA/ Any Degree. ✆ 97034 55550.

Wanted Qualified/ Experienced P.G./B.Ed Teachers to Teach Eng/SS in High School Division. Contact: Principal, Sri Aditya E.M. High School, Siddhantam. Ph: 98495 73261, 08819- 273260.

Wanted Hindi, SP. English, P.E.T. for 3rd-10th. attractive Salary Hostel Facility. R.K. School, Pothavaram, Nallajerla Mandal. 80960 53981.

ప్రముఖ కంపెనీల DSA వద్ద అన్-సెక్యూర్డ్, బిజినెస్, పర్సనల్, హోమ్, మార్ట్‌గేజ్, అగ్రి, SME లోన్స్‌లో పనిచేయుటకు, & మరిన్ని జాబ్స్ కొరకు అభ్యర్థులు కావలెను. ✆ 90102 62636.

శ్రీ సౌత్‌ఇండియా ఓల్డేజ్ హోమ్‌లో ముసలివారికి, పేషెంట్‌లకు సేవ చేయుటకు 1 సం॥ అనుభవం, 20-35 సం॥ వయస్సుగల స్త్రీ/పు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీతం: 10 వేలు. హుకుంపేట, రాజమండ్రి. ✆ 77308 88377, 99851 25809.

ద్వారకాతిరుమల మం॥ కొడిగూడెం గ్రామం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో పనిచేయుటకు పూజారులు కావలెను. Cont: 94936 98923.

రాజమండ్రి, ప్రకాశ్‌నగర్‌లోని శ్రీహసిత హాస్పిటల్‌నందు పనిచేయుటకు నర్సులు M/F, ల్యాబ్ టెక్నీషియన్స్, సూపర్‌వైజర్స్ మరియు మెడికల్ షాపులో సేల్స్ గర్ల్స్ కావలెను. ✆ 92473 96614.

US Based Co.లో రోజుకు 2 లేక 4 గం॥లు పనిచేస్తూ 30 వేలు ఆపై సంపాదించే వ్యాపార అవకాశం. గ్రాడ్యుయేట్స్ మాత్రమే. గృహిణులు సంప్రః ✆ 73967 05171.

హైదరాబాద్‌లో అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు/ బేబీకేర్ చిన్నపిల్లలను చూసుకొనుటకు కేర్‌టేకర్స్/ ఆయామ్మలు/వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం: 12,000/- నుండి 15,000/- వరకు. నర్సులకు ANM, GNM, B.Sc జీతం: 20,000/- నుండి 25,000/- వరకు Age: 25+35Y, 1 సం॥ Exp కల్గి ఉండాలి. ఏజెంట్స్ కూడా సంప్రదించగలరు. కూకట్‌పల్లి. ✆ 9963489661/ 9966568882

ఏలూరు- Opp: జిల్లా కోర్టు గాయత్రి టెక్నాలజీస్‌లో పనిచేయుటకు నెట్ వర్కింగ్ & సిస్టమ్ సర్వీస్ ఇంజనీర్స్ కావలెను. సంప్రః 90101 34999.

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్‌కి లోన్స్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్, ఏజంట్స్ కావలెను. P/F బై. Sal./ కమీషన్ బేస్. ✆ 94944 86489, 98663 10906.

ఏలూరు R.R.పేట గోసంరక్షణ సమితిలో పనిచేయుటకు సూపర్‌వైజర్ కమ్ ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. వసతి ఏర్పాటు చేయబడును. ✆ 08812-235518, 77025 84465.

పాలకొల్లులో ప్రముఖ ల్యాబ్ నందు పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. జీతం: 5 వేల నుండి 10 వేలు. ✆ 94405 60449.

శ్రీరామచంద్ర ITI భీమవరం వారికి ఎలక్ట్రికల్, మెకానికల్, ఆటోమొబైల్ నందు డిప్లొమో గాని, ఇంజనీరింగ్ గాని పూర్తిచేసినవారు ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 94408 44990.

ఏలూరు RRపేటలోని ప్రముఖ హోమియో హాస్పటల్‌లో పనిచేయుటకు 10th ఆపైన చదివి R.R.పేట దగ్గరలో ఉండే పెళ్లికాని స్త్రీ అభ్యర్థులు కావలెను. ✆ 9440183626.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్‌వైజర్స్, ఇన్‌ఛార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్. Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

గోపాలపురం హోండా షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, హెల్పర్స్ కావలెను. కాంటాక్ట్: 80963 56644, 73860 23457.

ఏలూరు మినీ బైపాస్‌లో నూతనంగా ప్రారంభిస్తున్న లీలా శ్రీకృష్ణ ఆటో ఏజెన్సీస్‌లో చేయుటకు I.T.I. ఎలక్ట్రికల్ (ఫ్రెషర్స్/అనుభవం, 5 సం॥ అనుభవం గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 93468 12178.

సేల్స్ బాయ్స్ మరియు సేల్స్ గర్ల్స్ కావలెను. ఏలూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు కావలెను. పూర్తి వివరాల కొరకు సంప్రదించగలరు. సెల్: 77805 33440.

పాలకొల్లులో ప్రముఖ మల్టీక్యూసిన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి మాస్టర్స్ వెంటనే కావలెను. ✆ 94932 21313.

భీమవరం గాయిత్రి హాస్పటల్‌లో పర్స్ చేయుటకు B.Sc నర్సింగ్, G.N.M. నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ (M.Sc మైక్రో బయాలజీ), సూపర్‌వైజర్స్, ఆయాలు కావలెను. 9441812222, 90008 85585.

ఫైనాన్స్ కం॥లో చేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 13 - 18 వేలు. భాంచీఫ్స్ స్త్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. (M/F). 70971 23016, 7097723016.

పాలకొల్లులో ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, సీనియర్ అకౌంటెంట్ వెంటనే కావలెను. ✆ 98481 22242, 98854 49885.

East, West జిల్లాలో ఉద్యోగ అవకాశములు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగులో 5 వేలు - 8 వేలు తరువాత 20 వేలు - 25 వేలు + బైక్ Cont: 8374497845.

1st Step షోరూమ్ భీమవరం నందు పనిచేయుటకు సేల్స్‌బాయ్స్, సేల్స్‌గాల్స్ కావలెను. P.P.రోడ్డు, భీమవరం. సంప్ర. ✆ 80085 94094.

వంటమనిషి కావలెను. హైదరాబాద్‌లో పనిచేయుటకు 45 సం॥లోపు (m/f) కావలెను. అన్నిరకముల వంటలు చేయు టకు వచ్చి ఉండవలెను. వసతి సదు పాయం కలదు. అ॥ జీ॥ 98490 95454.

భీమవరంలో ప్రముఖ జ్యూయలరీ షాపు నందు పనిచేయుటకు హెల్పర్స్ & సేల్స్ బోయ్స్ కావలెను. Cont: 98661 33516.

జంగారెడ్డిగూడెంలో శ్రీరామచంద్ర విద్యా సంస్థల నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన Maths, English, Social studies బోధించుటకు హైస్కూల్ టీచర్స్ కావలెను & PET Male వార్డెన్‌లు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కలెక్షన్ క్లర్కులు కావలెను. ఇంటర్వ్యూ తేది 22-08-17 నుండి 31-08-17 వరకు 9 గం॥ల నుండి శ్రీరామచంద్ర విద్యా సంస్థలు, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డిగూడెం. సం॥ 97035 19056, 94942 67628.

తణుకు- ప్రముఖ ఎయిర్ కండీషన్ కంపెనీలో పనిచేయుటకు Ac సీనియర్ టెక్నీషియన్స్ కావలెను. తణుకు లోకల్, పరిసర ప్రాంతాల వార్కి ప్రాధాన్యత. ✆ 98481 41328.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500-19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

జంగారెడ్డిగూడెం, ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (F), మార్కెటింగ్ (M) ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైకు తప్పనిసరి, సెల్: 9182914940

ప్రముఖ సెక్యూరిటీ సంస్థ, కాకినాడకు ఫీల్డ్ / మార్కెటింగ్ ఆఫీసర్ కావలెను. ఇంటర్ ఆపై, కంప్యూటర్ తెలిసి ఉండాలి, సెక్యూరిటీ అనుభవంగలవారు సంప్రదించండి. తేది 20-8-17 (10-1) 8297428453.

పోలవరం, తాళ్ళపూడి, పట్టిసీమ, గుటాల ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. టైమ్: 12 hr. జీ: 9,000/-. ✆ 97045 32404, 79976 72753.

అర్జంటుగా కావలెను. Rjy, KKD (ఈస్ట్ & వెస్ట్) ఏలూరు, విజయవాడ ప్రైవేట్ కోఆపరేటివ్ సొసైటి బ్యాంకులలో పనిచేయుటకు 10th to MBA బి.టెక్ జీ: 15,000 to 35,000 ✆ 70322 26195, 88854 94368.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు X to PG అర్హత గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత భోజన వసతి కలదు. Cell. 85109 73559, 85109 73845

గుంటూరు జిల్లా పొన్నూరు దగ్గర చేపల చెరువు నందు పనిచేయుటకు వాచ్‌మెన్ (సెక్యూరిటీ గార్డ్) కావలెను. జీతం: 9000/- ఉచిత వసతి కలదు. ✆ 99591 48326.

హైదరాబాద్‌లో ఉంటున్న చిన్న ఫ్యామిలీకి ఇంటిపని/ వంటపని చేయుటకు ఏ బాదరాబందిలేని 30-40 సం॥ మధ్యలో ఉన్న ఆడ మనిషి కావలెను. ✆ 7032404976

రాజమండ్రిలో ISI వాటర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు కెమిస్ట్ మరియు మైక్రో బయాలజిస్టులు కావలెను. Contact: ✆ 88866 76666.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజ్/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజ్ & స్టాఫ్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

ప్రముఖ ఇన్సూరెన్సు కంపెనీకి టెలికాలింగ్ అనుభవం ఉన్న అమ్మాయిలు కావలెను. ఏదైన డిగ్రీ చదివి ఉండాలి. భీమవరం వారికి ప్రాధాన్యత. ✆ 93947 77789, 96030 45130.

ఏలూరులో ప్రముఖ మొబైల్ నెట్‌వర్క్ ఆఫీసు నందు పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం, కంప్యూటర్ నాలెడ్జ్, వాక్ చాతుర్యం, చొరవ, ఉత్సాహం కలిగి డిగ్రీ పాసైన స్త్రీ అభ్యర్థులు, స్థానికులు కావలెను. సంప్రః 98485 82834.

పాలవెల్లి రిసార్ట్స్ నందు హౌస్ కీపింగ్, కిచెన్, F&B లు కావలెను. Q: 7th to ఇంటర్. జీతం: అనుభవంను బట్టి. దరఖాస్తులు stay@palavellirresores.com ✆ 76740 15038.

తణుకు ఇంజినీరింగ్ కన్సల్‌టెన్సీ నందు పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన రిసెప్షనిస్ట్ కావలెను. ✆ 91601 52999.

లైట్/హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్స్ కావలెను. 96403 56789.

FMCGలో అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. భీమవరం పరిసరాల ప్రాంతాలవారికి మాత్రమే. జీతం+ఇన్‌సెంటివ్. 96403 56789.

పైజాగ్, ఋషికొండ బీచ్ దగ్గర నూతనంగా పెట్టబోయే హోటల్‌లో పనిచేయుటకు రాజుల మాంసాహార వంటలు రుచికరంగా చేయగలిగిన వంటవాళ్లు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 80087 67555.

బ్రాంచ్ మేనేజర్: ఇంటర్/డిగ్రీ ఇన్సూరెన్స్, మార్కెటింగ్ & సేల్స్ రంగంలో అనుభవంగల వారికి ప్రాధాన్యం. పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేయుటకు యువకుల నుండి దరఖాస్తులు కోరడమైనది. జీతం: 15,000+ ఇన్సెంటివ్+ అలవెన్సెస్. ఆసక్తిగల అభ్యర్థులు ది. 21/8/17 సోమవారం ఉ: 10 గం॥ నుండి జరుగు ఇంటర్వ్యూకు పూర్తి బయోడెటాతో టెన్త్, ఇంటర్, డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికేట్స్, ఆధార్ కార్డు (వెరిఫికేషన్ కొరకు) 6 ఫోటోస్‌తో హాజరుకాగలరు. ✆ 98666 33076, 98853 64143. శ్రీరామ్‌చిట్స్, ఏలూరు జోన్.

ఏలూరు మెయిన్‌బజార్ చందన బ్రదర్స్ ఎదురుగా పురుగుల మందు షాపులో పనిచేయుటకు హెల్పర్ (Male) కావలెను. ✆ 98481 47485.

Girls మంచి చిరునవ్వు, భాష, తెలివితేటలు కలిగిన సేల్స్ Girls రెడిమేడ్స్ షాపునకు కావలెను. శీతల్ రెడీమేడ్స్, R.R. పేట, ఏలూరు. ✆ 78930 79638.

భీమవరంలో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన నర్సులు, కాంపౌండర్లు, రిసెప్షనిస్టులు కావలెను. నర్సులకు థియేటర్ వర్క్ నేర్పించబడును. సంప్రః 94418 56899.

కొవ్వూరులో ప్రముఖ డెంటల్ క్లినిక్‌నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ల్యాబ్ అసిస్టెంట్స్ Male/Female కావలెను. సెల్: 97000 85885.

భీమడోలు బజాజ్ షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ (ఫిమేల్) కావలెను. Cont: 91330 97772.

నాయుడు డ్రెస్సెస్ రెడిమేడ్ షాపులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్, సేల్స్‌గరల్స్, హెల్పర్స్ కావలెను. నాయుడు డ్రెస్సెస్, తాడేపల్లిగూడెం. ✆ 94414 48040.

Wanted: PFC Managers- 25 సం॥ Xth పాస్ై, పాస్‌కార్డు ఉండి మార్కెటింగ్ చెయ్యగల పు/స్త్రీ మండలాల వారీగా కావలెను. విశ్వనాథశర్మ: 70132 67589, 94416 77945.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC, BCలు కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. వయస్సు: 30 సం. - 50 సం., చదువు: 10th - డిగ్రీ, నాగోలు. ✆ 95051 24000, 95051 25000.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో వృద్ధులు, మంచాన ఉన్నవారికి సేవ చేయుటకు సేవాభావంగల ఆడ/ మగవారు కావలెను. మంచిజీతం+ భోజనం+ వసతి. ✆ 95420 47788, 96032 03355.

GNM/B.Sc నర్సింగ్ అర్హత 2 సం॥ అనుభవం కల్గిన I.C.U/O.T నర్సులు మరియు అనుభవం గల P.R.O. లు కావలెను. హాస్టల్ వసతి కలదు. జానకి హాస్పటల్, నరసాపురం. Ph: 96662 66641, 70324 65627.

భీమవరంలో ప్రముఖ CC-TV కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: 99485 96866.

పనిమనిషి లేదా ఆయా కావలెను (స్త్రీ) భీమవరంలో కదలలేని స్థితిలో ఉన్న వృద్ధురాలకు సేవచేయుటకు. ఉచిత, భోజన, జీతం. Cont: 99481 61684.

ప్రముఖ చెదల నివారణ సంస్థలో పనిచేయుటకు పురుషులు, Pest Control ఆపరేటర్స్ కావలెను. Q: 10th P/F. Cont: 86390 59566, 99515 28883.

భీమవరం హోటల్‌లో గారె, వడ, పునుకు, బజ్జి, సమోస, చపాతి, దోశ, పరోట మాస్టర్స్ జీ: 24 వేలు. ఇడ్లి, స్నాక్స్, కటింగ్, రుబ్బింగ్ జీ: 18 వేలు. పార్సిల్/సప్లయ్ జీ: 12 వేలు. వసతి, భోజనం. ✆ 88866 26276.

భీమవరంలో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. లోకల్ వార్కి ప్రాధాన్యత. Qly: డిగ్రీ. ✆ 84669 98830.

హైదరాబాద్‌లో నూతనంగా ప్రారంభం కానున్న రెస్టారెంట్‌కు 10th/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువకులు సూపర్‌వైజర్స్/గా/ స్టోర్‌బాయ్స్/గా/ స్టీవర్డ్స్/గా పని చేయుటకు కావలెను. & దోశ మాస్టర్స్/ కూరగాయల కటింగ్ మాస్టర్స్/ మాస్టర్ అసిస్టెంట్స్/ వంట మాస్టర్లు (ఆదీమగ - నాన్‌వెజ్/ ఆంధ్రా బిరియానీ/సలాడ్లు చేయుటకు కావలెను. వసతి + భోజనం ✆ 9032253733

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ (DSA)కి పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, ఏజెంట్స్ కావలెను. P/F, Sal/ కమీషన్ బేస్. ✆ 99493 73676.

తణుకు- ప్రముఖ కంప్యూటర్ సెంటర్‌నందు MS Office, DTP, Tally, C మరియు Java కోర్సులలో అనుభవం గల ఫ్యాకల్టీ (ఫుల్/పార్ట్) మరియు రిసెప్షనిస్ట్ కావలెను. కాంటాక్ట్ సెల్: 94400 07007.

MORE CLASSIFIEDS 11

పెరటి 'ఫలం'.. ఎంతో మధురం!

కాలంతో పరుగులు పెడుతున్న నేటి ప్రపంచంలో పెరట్లో ఉన్న కాసింత స్థలంలో వివిధ రకాల పండ్లమొక్కలను పెంచుతున్నారు కొందరు వృక్షప్రేమికులు. సాధారణంగా ఒక్కో సీజన్లో ఒక్కో రకం పండ్లు కాస్తాయి. కాని ఏడాది పొడవునా కాసే మేలుజాతి రకాలను పెంచుతూ తమ ప్రత్యేకతను చాటుతున్నారు.. కాళ్ల మండలంలోని పలువురు రైతులు.

పండ్లమొక్కల పెంపకంపై పలువురి ఆసక్తి


పెరట్లో కాసిన మామిడిపండ్లను చూపుతున్న బాపిరాజు

కాళ్ల, న్యూస్‌టుడే

ఇసుకనేలలు, ఉత్తరాది రాష్ట్రాలలో ఉండే చల్లని వాతావరణంలో పెరిగేవి కూడా ఇక్కడ పండ్లు కాస్తూ అబ్బురపరుస్తున్నాయి. అధికశాతం మేలుజాతి రకాలుండటం విశేషం. వీటిలో కొన్ని ఔషధ లక్షణాలు కలిగిన ఉన్నాయి.

★ ఏలూరుపాడు గ్రామానికి చెందిన **ఎంవీ సూర్యనారాయణరాజుకు** మొక్కలు పెంచడమంటే ఆసక్తి. దేశంలోని పలుప్రాంతాల నుంచి వివిధ రకాల పండ్ల మొక్కలను తీసుకొచ్చి పెంచుతున్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో కనిపించే కమలానిమ్మ రకం పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. ఇవి తియ్యగా ఉంటూ ఔషధాలుగా కూడా ఉపయోగపడుతుంటాయని ఆయన చెబుతున్నారు. అలాగే దొండ ఉసిరి, రాసిఉసిరి, సపోటా, మామిడి, కమలా, అంజూరం, కమరిక, జామ వంటి ఫలాలు ఏడాది పొడవునా కాస్తున్నాయి. ముఖ్యంగా దొండ ఉసిరి వంటి ఫలాలు ఆరోగ్యకరమని సూర్యనారాయణరాజు వివరిస్తున్నారు.


దొండ ఉసిరి చెట్టుతో సూర్యనారాయణరాజు

'కేజీ' జామ..

సాధారణంగా జామచెట్లు మనందరి ఇళ్లలోనూ కనిపిస్తాయి. ఏలూరుపాడు గ్రామానికి చెందిన **దాట్ల బాపిరాజు** ఇంటి పెరట్లో మాత్రం కేజీజామ కాయలు కనిపిస్తాయి. అరచేతి కంటే ఎక్కువ పరిమాణంలో ఉండే ఈ పండ్లను 'కేజీ' జామ అంటారు. ఈ కాయ ఒక్కోటి కిలో బరువు వరకు తూగుతాయి. వీటితోపాటు పునాస, బరామత్ జాతులకు చెందిన మామిడిచెట్లు ఏడాది పొడవునా కాయడం ఇక్కడ విశేషం.


కమరిక ఫలవృక్షం


బాపిరాజు ఇంట్లో కాసిన మామిడికాయలు


యాపిల్ మొక్క ఇదిగో..

పనస..

కొళ్లకూరు గ్రామానికి చెందిన **గాదిరాజు చినలచ్చిరాజు** నివాసంలో వివిధ రకాల పండ్ల మొక్కలు ఉన్నాయి. వీటిలో పనస చెట్లు ఎక్కువగా ఉన్నాయి. ఇవి కూడా ఏడాది పొడవునా కాస్తూ అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నాయి. ఏకంగా పదుల సంఖ్యలో కాయలు కాసిన చెట్లను చూసేందుకు గ్రామస్థులు వస్తున్నారు. దీంతో పాటు మామిడి, జామ వంటి పండ్ల మొక్కలతో పాటు వివిధ రంగుల గులాబీలు, మందార పుష్పాలు ఇక్కడ మనకు దర్శనమిస్తాయి.


లచ్చిరాజు నివాసంలో పనసకాయలు


సపోటా


లక్ష్మీపతిరాజు నివాసంలో కాసిన ద్రాక్షగుత్తులు


అంజూర ఫలాలివిగో..

శీతల ప్రాంతంలో పెరిగే ద్రాక్ష.. యాపిల్

సాధరణంగా ఉత్తరాది ప్రాంతంలో కాసే ద్రాక్ష, యాపిల్ వంటి పండ్లమొక్కలకు ఇసుకనేలలు అనుకూలం. కాళ్లకూరు గ్రామంలోని ముదుండి **లక్ష్మీపతిరాజు** అనే రైతు ఇంటి పెరట్లో కాసిన తెల్లద్రాక్ష, యాపిల్, నారింజ పండ్ల మొక్కలు ఆకర్షిస్తున్నాయి. ద్రాక్షపండ్లు గుత్తులుగుత్తులుగా కాస్తుండగా యాపిల్ మొక్క బాగా పెరగుతోంది. వీటితోపాటు వివిధ రకాల పుష్ప, పండ్లజాతి మొక్కలు ఇక్కడ పెరుగుతున్నాయి. ఇలా పల్లెల్లో పెరట్లోనే వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పుష్పజాతుల మొక్కలు పెంచేందుకు చేస్తున్న కృషి అభినందనీయం.

అరుదైన ఘనత
అరుదెంచిన వేళ..!


ఇలపకుర్రు: కార్పొరేట్ తరహాలో మరుగుదొడ్లు ఇలా


ఇలపకుర్రు మైదానం

జాతీయ స్వచ్ఛ విద్యాలయకు జిల్లాలో నాలుగు పాఠశాలల ఎంపిక

ఒకటిన దిల్లీలో పురస్కార ప్రదానం

యలమంచిలి, న్యూస్‌టుడే

జిల్లాకు మరో అరుదైన ఘనత లభించింది. స్వచ్ఛతకు లభించిన పురస్కారాన్ని దేశరాజధానిలో అందుకోనుంది. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న స్వచ్ఛభారత్‌లో భాగంగా స్వచ్ఛవిద్యాలయకు జిల్లాలోని యలమంచిలి మండలం ఇలపకుర్రు ఉన్నతపాఠశాల, పాలకొల్లు బి.వి.ఆర్.ఎం. బాలికల ఉన్నతపాఠశాల, వట్లూరు జడ్పీ ఉన్నతపాఠశాల, తణుకులోని 15వ పురపాలక ప్రాథమిక పాఠశాల ఎంపికయ్యాయి. గతేడాది అక్టోబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో జిల్లానుంచి ఎనిమిది పాఠశాలలు స్వచ్ఛవిద్యాలయకు ఎంపికవ్వగా.. వీటిలో ప్రస్తుతం నాలుగు జాతీయ పురస్కారానికి ఎంపికయ్యాయి. వచ్చేనెల ఒకటిన దిల్లీలో జరగబోయే కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులుకు పురస్కారాన్ని అందించనున్నారు. ప్రధాని నరేంద్రమోదీ లేక కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి చేతులమీదుగా పురస్కారం అందుకునే అపురూప అవకాశాన్ని చేజిక్కించుకున్న తరుణంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషిపై 'న్యూస్‌టుడే' కథనం.

తీవ్ర పోటీలో విజేతగా ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత - ఆరోగ్య ప్రమాణాలు మెరుగ్గా ఉన్న వాటిని ఈ పురస్కారానికి ఎంపికచేశారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలో 24 రాష్ట్రాలు పాల్గొన్నాయి. తమిళనాడు నుంచి అత్యధికంగా 25, మన రాష్ట్రం నుంచి 21, రాజస్థాన్ నుంచి 15 పాఠశాలలు ఈ పురస్కారానికి ఎంపికయ్యాయి. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన రాష్ట్రాలకే జాతీయ పురస్కారాలు దక్కాయి. దిల్లీ వేదికపై పురస్కారాలు అందుకుంటున్న మూడు రాష్ట్రాల్లోని మూడు అత్యుత్తమ పాఠశాలలకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నారు. ఎంపికైన పాఠశాలలకు రూ.50 వేలు యాజమాన్య కమిటీ ఖాతాకు జమచేస్తారు. వీటిని ఆయా పాఠశాలల అభివృద్ధికి వినియోగించవచ్చు. ***పాయింట్లలో ఇలా..*** పాలకొల్లు బీవీఆర్ఎం ఉన్నత పాఠశాలకు 81.9 శాతం పాయింట్లు, వల్లూరు జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాలకు 77 పాయింట్లు, ఇలపకుర్రు జడ్పీ ఉన్నత పాఠశాలకు 76 పాయింట్లు, తణుకు పురపాలక ప్రాథమిక పాఠశాలకు 75.8 పాయింట్లు వచ్చాయి.

అన్నింటా ప్రత్యేకత

యలమంచిలి మండలం ఇలపకుర్రు పాఠశాల పరిశుభ్రతలోనేగాక ఇతర విషయాల్లోనూ ప్రత్యేకంగా నిలుస్తోంది. పాఠశాలతోపాటు ఇక్కడ బాలబాలికల మరుగుదొడ్లను చూస్తే కార్పొరేట్‌స్థాయిలో ఉంటాయి. మరుగుదొడ్ల ఆకృతి బయటనుంచి చూస్తే మరుగుదొడ్డి అంటే ఎవరూ నమ్మలేని పరిస్థితి ఉందంటే అతిశయోక్తిలేదు. విద్యార్థులు తాగునీటి ట్యాంకు, విశాలమైన మైదానం, పార్లమెంట్ ఆకృతిలోఉన్న పాఠశాల భవనం అన్నిటా ప్రత్యేకంగా నిలుస్తాయి. జాతీయ పురస్కారాన్ని అందుకోవడానికి ప్రస్తుతం ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడిగా కొనసాగుతున్న ఆరిమిల్లి శ్రీనివాస్, తొమ్మిదోతరగతి చదువుతున్న విద్యార్థి బొలిశెట్టి శివసూర్య ఈనెల ఒకటి నాటికి దిల్లీ చేరుకోనున్నారు.

కష్టానికి ఫలితం



పాఠశాలలో పరిశుభ్రత గురించి నేను నా స్నేహితులు గడిచిన నాలుగేళ్లుగా కష్టపడుతున్నాం. పిచ్చి మొక్కలను తొలగించడం దగ్గర నుంచి మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకున్నాం. విద్యార్థులంతా పరిశుభ్రతను తూచా తప్పకుండా పాటిస్తారు. మా మాస్టారుతోపాటు నన్ను కూడా దిల్లీ తీసుకెళ్లడానికి నిర్ణయించారు. చాలా అనందంగా ఉంది. ఎప్పుడెప్పుడు దిల్లీ చూస్తానా అని ఆత్రుతగా ఉంది. - **బొలిశెట్టి శివసూర్య, తొమ్మిదోతరగతి, ఇలపకుర్రు**

విద్యార్థులు సగం కారణం



మా పాఠశాల పరిశుభ్రతలో మేటిగా నిలిచిందంటే విద్యార్థులు సగం కారణం. ఉపాధ్యాయుల నిబద్ధతకు విద్యార్థుల చిత్తశుద్ధి తోడవ్వడం వల్ల జాతీయ పురస్కారానికి ఎంపికయ్యాం. అరుదైన పురస్కారాన్ని అందుకోవడానికి వెళ్తున్నందున సంతోషంగా ఉంది. - **ఆరిమిల్లి శ్రీనివాస్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు, ఇలపకుర్రు**

పరిశుభ్రతకు నిలయంగా..

పెదపాడు, న్యూస్‌టుడే: పెదపాడు మండలం వట్లూరు ఉన్నత పాఠశాల పరిశుభ్రతకు నిలయంగా పేరు తెచ్చుకుంది. పాఠశాల ఆవరణలోకి ప్రవేశించగానే ఆవరణ మొత్తం చాలా శుభ్రంగా కన్పిస్తుంది. విద్యార్థులు వినియోగించే మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తున్నారు. మధ్యాహ్న భోజనానికి ముందు, తర్వాత విద్యార్థులు చేతులు శుభ్రపరచుకుంటారు. అలాగే విద్యార్థులు వారు తల్లిదండ్రులు కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ఒక్కో విద్యార్థి వాటిని దత్తత తీసుకున్నారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నారు. సులభంగా అర్థం చేసుకునేలా బోధన సాగుతోంది. డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలను దాతలు సమకూర్చడంతో విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాల గురించి తెలుసుకోగలుగుతున్నారు. తమ పాఠశాల జాతీయ స్థాయిలో పురస్కారం సాధించడం సంతోషంగా ఉందని మండల విద్యాశాఖాధికారి, ప్రధానోపాధ్యాయుడు దేవినేని వెంకటరమణ తెలిపారు.



పరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్డి



సురక్షిత మంచినీరు అందించేందుకు ఫిల్టర్లు

మెరుగైన 'బడి'

బీవీఆర్ఎం ఉన్నత పాఠశాల



పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: పాలకొల్లు బీవీఆర్ఎం ఉన్నత పాఠశాల విద్యాప్రమాణాల్లో అత్యధిక పాయింట్లు సాధించి జాతీయ పురస్కారానికి ఎంపికైంది. 1976లో స్కాట్ అండ్ గైడ్స్‌లో జాతీయ పురస్కారాన్ని అప్పటి ప్రధాని మొరార్జీదేశాయ్ చేతుల మీదుగా అందుకుంది. మళ్లీ 41 ఏళ్ల తర్వాత మరోసారి జాతీయస్థాయి స్వచ్ఛవిద్యాలయ పురస్కారానికి ఎంపికైంది. ఈ పాఠశాల పరిశుభ్రతలోనే కాదు.. బోధనలో అత్యుత్తమంగా నిలవడంతో ఈ పాఠశాలలో చేరే బాలికల సంఖ్య ఏటా పెరుగుతూ వస్తోంది. ఉపాధ్యాయులతోపాటు దాతలు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం వలన ఇక్కడ చదువుకున్న బాలికలు ప్రతి ఏడాది ఐఐటీకి ఎంపికవుతున్నారు. ఇలా అన్ని రంగాల్లోనూ ముందు వరుసలో నిలుస్తోంది.

అదృష్టంగా భావిస్తున్నా



జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలల కంటే బీవీఆర్ఎం ఉన్నత పాఠశాలకు 81.9 పాయింట్లు సాధించి ప్రథమస్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలో ఈ అవార్డుకింద రూ.50వేలు నగదుతోపాటు ప్రశంసా పత్రం అందుకోనున్నాను. ఇంకా పూర్తిగా సమాచారం అందలేదు. ఒకపాఠశాలకు రెండు జాతీయ అవార్డులు ఉండడం అరుదైన సంఘటనే.

- వై.ప్రభాకరశాస్త్రి, ప్రధానోపాధ్యాయుడు

స్వచ్ఛంగా.. పరిశుభ్రంగా

తణుకు లాల్ బహదూర్ శాస్త్రి 15వ నంబరు పాఠశాల



తణుకు పాతూరు, న్యూస్‌టుడే: తణుకు పట్టణంలోని లాల్‌బహదూర్ శాస్త్రి 15వ నంబరు ప్రాథమిక పాఠశాల ఏకోపాధ్యాయ పాఠశాల. 35 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు బోధనోపకరణాలు ఉపయోగించి మాత్రమే బోధిస్తున్నారు. చదువు విషయంలో ప్రతీ విద్యార్థిపై ఉపాధ్యాయిని వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటున్నారు. తరగతి గదిలో నాలుగువైపులా గోడలకు బోధనోపకరణాలు ముద్రించారు. వీటి ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇక్కడి ఉపాధ్యాయిని తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బూట్లు కొనుగోలు చేశారు. విద్యార్థులు సోమవారం నుంచి శుక్రవారం వరకూ ఏకరూప దుస్తులు ధరిస్తూ పాఠశాలకు వస్తున్నారు. పాఠశాలలో పచ్చదనం - పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నారు. పాఠశాల ఆవరణలో నీడనిచ్చే పచ్చని వృక్షాలతోపాటు పెరట్లో పలు రకాల కూరగాయల మొక్కలు, అరటి చెట్లు పెంచుతున్నారు. వాటిలో పండే కూరగాయలనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వడ్డిస్తున్నారు. పాఠశాల ఆవరణలో శౌచాలయాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్నారు. శౌచాలయాలకు పైప్‌లైన్ ద్వారా నీటి సౌకర్యం కల్పించారు. దీంతో ఈ పాఠశాల జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయంగా ఎంపికయింది.

స్వచ్ఛతకు ప్రాధాన్యం



పాఠశాల ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్నాం పాఠశాల జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికవడం ఆనందంగా ఉంది. దీనికంతటికీ కారణం పాఠశాలలో కల్పించిన ఉన్నత ప్రమాణాలే. భవిష్యత్తులో విద్యార్థులను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తా.

- బురగా మేరీమాణిక్యం, ప్రధానోపాధ్యాయిని

చిన్నారుల జీవితాల్లో 'అరుణోదయం!'

తాను అభ్యసించిన విద్యను తన జీవితం కోసం కాకుండా ఎందరో చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగిస్తూ ఓ మహిళ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. ముఖ్యంగా కొందరు వయసు పెరిగినా బుద్ధి వికసించక వారి పనులు వారే చేసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉంటారు. అలాంటి వారిని అక్కున చేర్చుకోవడంతో పాటు ప్రత్యేక పాఠశాలలను నిర్వహిస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు.. చింతలపాటి అరుణాదేవి. కాళ్ల మండలం పెదఅమిరంలో 'అరుణోదయ మనోవికాస కేంద్రం' పేరుతో గత 20 ఏళ్లుగా ఆమె చేస్తున్న సేవలు ఇలా ఉన్నాయి.

☛ 20 ఏళ్లుగా మానసిక వికలాంగుల అభ్యున్నతికి కృషి

☛ దాతల ప్రోత్సాహంతో మరింత ముందుకు


చిన్నారులకు ప్రత్యేక బోధన చేస్తున్న సిబ్బంది

కాళ్ల, న్యూస్‌టుడే

పిల్లలు భగవంతుని ప్రతిరూపాలని పెద్దలు చెబుతుంటారు. అలాంటి వారితో ఎంతసేపు గడిపినా విసుగు ఉండదు. మామూలు చిన్నారులతో పోల్చితే మానసిక వికలాంగులుగా పుట్టిన వారిని సాకడం కొద్దిగా కష్టమే అని చెప్పవచ్చు. కొన్ని సందర్భాల్లో కనిపెంచిన తల్లిదండ్రులే వారిని విసుక్కుంటారు. కాని అరుణాదేవి అలా కాదు. మానసిక వికలాంగుల పట్ల ఆమెకు ప్రత్యేక అభిమానం ఉంది. డిప్లమో ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు చదివిన ఈమెకు సమాజ సేవ చేయాలనే తపన ఏర్పడింది. 1993లో రాజమహేంద్రవరం వెళ్లినప్పుడు అక్కడ మానసిక వికలాంగుల కోసం నడుస్తున్న ఓ పాఠశాలను చూశారు. తాను కూడా అలాంటి సేవ చేయాలని నిర్ణయించుకున్నారు. దీనికి భర్త సూర్యనారాయణరాజు కూడా అంగీకరించి ప్రోత్సహించారు. చిన్నారులకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని భావించిన ఆ దంపతులు 1998 జూన్ 16న 'అరుణోదయ మనోవికాసకేంద్రం' పేరుతో భీమవరంలోని రామకృష్ణ ప్రకృతి ఆశ్రమంలో మానసిక వికలాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలను నెలకొల్పారు. అనంతరం దానిని పెదఅమిరానికి మార్చారు.

కష్టాలను భరిస్తూ..

తొలుత ఏడుగురు విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాలలో క్రమంగా అన్ని సదుపాయాలు కల్పించారు. డైరెక్టరుగా అరుణాదేవి అన్ని బాధ్యతలు చూసేవారు. ఆమె భర్త ఆర్థిక సహకారం అందించే వారు. అనంతరం విద్యార్థుల సంఖ్య 150కి చేరింది. ఇది కేంద్రంలో జరుగుతున్న సేవలకు గుర్తింపు అనుకున్నా ఎవరి సాయం లేకుండా ఇంతమందికి విద్య, వసతి కల్పించడం రానురాను భారంగా మారింది. దీంతో ప్రస్తుతం చిన్నారులకు ప్రత్యేక విద్యను మాత్రమే అందిస్తున్నారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాలకు చెందిన 45 మందికి ప్రత్యేక విద్యతో పాటు ఫిజియోథెరపి, ఇతర చికిత్సలు అందిస్తున్నారు. ఈ విధంగా కేంద్రం నడిపేందుకు ప్రతినెలా సుమారు రూ.80వేల వరకు ఖర్చవుతోంది.

దాతల ప్రోత్సాహంతో ఉత్తేజం

ఓవైపు మనోవికాస కేంద్రం నడపటంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురవటం.. మరోవైపు కేంద్రం నిర్వహణకు గూడు లేనివైనం నిర్వాహకులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది. ఈ క్రమంలో కొందరు దాతలు తామున్నామంటూ ముందుకొచ్చారు. వారివంతు సాయం అందించారు. ఈ క్రమంలోనే పెదఅమిరంలో జీకేఎఫ్ గోపీ సోదరులు స్థలాన్ని కేటాయించటంతో ఇందులో భవనం నిర్మించారు. దీంతో పాటు మరికొందరు దాతలు ఆర్థికంగా, ఇతర మార్గాల్లో సహకరిస్తున్నారు. కొందరు తమ కుటుంబ సభ్యుల వేడుకల సందర్భంగా కొంత ఆర్థికంగా చేయూతనందించి మనోవికాస కేంద్రంలో చిన్నారులకు భోజనం అందిస్తున్నారు.

ప్రత్యేక విద్యతో మార్పు

అరుణోదయ మనోవికాస కేంద్రంలో అయిదు తరగతులుగా విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. అయిదేళ్ల నుంచి ఏడేళ్లలోపు వారిని ప్రీప్రైమరీగా, ఏడేళ్ల నుంచి తొమ్మిదేళ్లలోపు వారిని ప్రైమరీగా విభజించారు. తొమ్మిదేళ్ల నుంచి పన్నెండేళ్లలోపు వారిని సెకండరీ తరగతిగా, పన్నెండేళ్ల నుంచి పద్నాలుగేళ్ల చిన్నారులను ప్రీఒకేషనల్ తరగతిగా, పదిహేనేళ్లు దాటినవారిని ఒకేషనల్ తరగతి విద్యార్థులుగా గుర్తించి పాఠశాల బోధిస్తున్నారు. కాళ్ల మండలం పెదఅమిరం, కోపల్లె, బొండాడ గ్రామాలతో పాటు భీమవరం పరిసర ప్రాంతాలైన గునుపూడి, మహదేవపట్నం, చినఅమిరం, తాడేరు, రాయలం ఇతర ప్రాంతాల నుంచి విద్యార్థులను తీసుకు వచ్చి ప్రత్యేక విద్యను అందిస్తున్నారు.

వారి ఆనందమే...



మానసిక ఎదుగుదల లోపంతో పుట్టిన చిన్నారులకు సేవ చేయడంలో ఎంతో ఆనందముంది. నిస్వార్థంగా సేవ చేస్తున్న మాకు దాతల ప్రోత్సాహం మరింత ఉత్తేజాన్నిస్తోంది. మానసిక పరిపక్వత లేని వారిని సమాజంలో ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు దేవుడు మాకు అవకాశమిచ్చాడనిపిస్తుంది. దీనికి నా భర్త, పిల్లలు, సిబ్బంది, దాతలు సహకరిస్తున్నారు.

- చింతలపాటి అరుణాదేవి, డైరెక్టరు, ప్రిన్సిపల్, అరుణోదయ మనోవికాసకేంద్రం.


ఆటపాటలతో చిన్నారుల్లో ఉత్తేజం నింపుతున్న కేంద్ర నిర్వాహకులు


పెదఅమిరంలోని అరుణోదయ మనోవికాస కేంద్రం


తోటపనిలో నిమగ్నమైన మానసిక వికలాంగ విద్యార్థులు

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...

చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- **బి.రామారావు,** నిజామాబాద్

అక్షరాల బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- **వాడపల్లి, నవచరణ్ రాయుడు,** గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుంది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుంది దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.



జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.





విదేశం... విశేషం!



■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెస టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.

■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- **సీఏ పద్మనాభరావు,** విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

CLASSIFIEDS

JOBS



ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు తణుకు అత్తిలి, మార్టేరు, రావులపాలెం ఏరియాలలో 2,3,4 వీలర్స్ ఫైనాన్స్ చేయుటకు బిజినెస్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. ✆ 92999 94599.

ఏలూరు నందు బదిరుల పాఠశాలలో హాస్టల్ నందు వుండి పనిచేయుటకు లేడీ టీచర్స్ కావలెను. సంప్రదించండి. సెల్ నెంబర్: 99486 00642 ఏలూరు.

ఏలూరు RRపేట ప్రముఖ ఆఫీసులో పనిచేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. వ. 30 సం॥లోపు Q.10th ఆపైన జీతం. 5000/-, ✆ 83339 35119.

ఏలూరు ప్రముఖ ఇన్సూరెన్సు కంపెనీ నందు పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. బహుమతులు, విదేశీయానం మొ॥ అవకాశాలు. ✆ 81213 94407.

ఏలూరు హాస్పటల్ నందు వర్కు చేయుటకు అనుభవజ్ఞులైన లేడీ కంప్యూటర్ టైపిస్టు కావలెను. MS ఆఫీసులో అనుభవం కలవార్కి ప్రాధన్యత. ✆ 81064 89232.

MARKETING/SALES

AP CIRCLES Looking For Marketing Executives To All Cities In W.G Dist Bike & Smart Phone Must. ✆ 90103 66879.

At Hyderabad 2000 acres Mega Gated Community DTCP Approved Project On Monthly Rs.10000/- Emi Facility Located At RRR & Pharma City Requires Marketing Professionals. Corporate Office At Banjara Hills. Ph: 9553345000

Required Marketing Staff - 2 No's, Qualification: Graduation And Freshers Also Apply Call: 9494575284.

MARKETING EXECUTIVE WANTED to work in Reputed Industrial Spares Shop. No Experience Needed. Should be willing to Travel East + West Godavari Dists. Contact with photo. Sree Rama Mill Stores, Opp. Hotel Challa Residency, Jos Alukkas Jewellery Opp. Road, T.Nagar, Rjy.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. 12 టైర్స్ యాసిడ్ ట్యాంకర్స్‌కు హెవీ లైసెన్స్‌తో పాటు హజర్డ్ యస్(ఎక్స్‌పోజల్) డ్రైవర్స్ ఈ క్రింది నెంబర్‌కు సంప్ర॥ సగ్గొండ, ✆ 80965 66540, 77290 75650.

ఏలూరులో పనిచేయుటకు హెవి వెహికల్ లైసెన్స్ ఉన్న డ్రైవరు కావలెను. సంప్రదించండి. సెల్: 83281 98634.

ACCOUNTING

టాక్స్ పనులను (Business Accounts, GST, TDS, ESI, PF) రాజమండ్రిలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. ✆ 9292959527.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Cropo-rate Homeopathy Clinic Best Salary with Accomo-dation ✆ 9052542325

TOURS & TRAVELS



కావేరిపుష్కరాలు మొదటిరోజు శ్రీరంగ పట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥యాత్ర లక్ష్మీటూర్స్. 98662 46466.

7 రోజుల కర్ణాటక కావేరి పుష్కరయాత్ర 17-09-17 రైలులో ప్రారంభం. బెంగుళూరు, మైసూర్, శ్రీరంగపట్నం, తలకావేరి, సుబ్రమణ్య, ధర్మస్థల, ఉడిపి, శృంగేరి, మురుదేశ్వర్, మూకాంబిక, గోకర్ణ అన్ని సదుపాయాలతో రూ. 7,695/- శ్రీ యతిరాజా ట్రావెల్స్. ✆ 9848137889.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥

స్వచ్ఛభారత్‌కు సమయం కేటాయించాలి

రైల్వేస్టేషన్ కూడలి (తాడేపల్లిగూడెం నందిబొమ్మకూడలి), న్యూస్‌టుడే: ప్రజలు వారంలో రెండు గంటల సమయాన్ని స్వచ్ఛభారత్ కార్యక్రమానికి కేటాయించాలని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ సిగ్నల్ టెలికామ్ ఇంజినీర్ అలీమ్ అన్నారు. గూడెం పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో శనివారం స్వచ్ఛ రైలు - స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అలీమ్ మాట్లాడుతూ మొక్కలను విరివిగా నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రయాణికులు చెత్తను రైళ్లలో, స్టేషన్లలో, పట్టాలు తదితర ప్రాంతాల్లో ఎక్కడ పడితే అక్కడ పారేయకుండా చెత్తకుండీల్లో వేయాలని విజ్ఞప్తి చేశారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం చేకూరుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంలో పలు ప్రధాన రైల్వేస్టేషన్లలో 15 రోజులపాటు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ డీఎంఎన్ కేజీ రామకృష్ణ, ఏఎస్‌టీఈ జీవీ రావు, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ చంద్రశేఖర్, స్థానిక రైల్వే మేనేజర్ యువీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.



పరిసరాలను శుభ్రం చేస్తున్న రైల్వే అధికారులు



దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని అందజేస్తున్న ఈఓ త్రినాథరావు

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు రూ. లక్ష విరాళం అందజేశారని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. తణుకు మండలం సజ్జాపురానికి చెందిన కరుటూరి వెంకట్రావు, శ్రీలక్ష్మి దంపతులు ఈ విరాళాన్ని శనివారం ఈఓకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాతకి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. స్వామి వారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని ఇచ్చారు. ఈసందర్భంగా ఈఓ మాట్లాడుతూ ఈ సొమ్మును బ్యాంకు ఖాతాలో జమ చేసి వచ్చిన వడ్డీతో దాత కోరిన రోజున వారి పేరు మీద అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు.

శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకులతిరుమల పారిజాతగిరి శ్రీనివాసునికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. స్వామివారికి వేకువజామున బాల భోగ నివేదన, తీర్థప్రసాదగోష్ఠి తదితర కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమార్ జరిపించారు. స్వామి వారి అన్నప్రసాదాన్ని అధిక సంఖ్యలో భక్తులు స్వీకరించారు. నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యనిర్వాహణాధికారి, ధర్మకర్తల మండలి ఛైర్మన్‌లు ఎంపీకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి, శేష వస్త్రాలతో సత్కరించారు.



గోకులతిరుమల పారిజాతగిరిలో ప్రదక్షిణలు చేస్తున్న ఎంపీ గోకరాజు గంగరాజు

నేడు బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక

లజపతిరాయ్‌పేట (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం నుంచి బుధవారం వరకు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు జరుగుతాయని క్లబ్ కార్యదర్శి గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రఘురామరాజు శనివారం తెలిపారు. పురుషులు, మహిళల ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక ఆదివారం జరుగుతుందని వారు వివరించారు. విజేతలకు 23న సాయంత్రం నాలుగు గంటలకు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

అన్న సంజీవని దుకాణాల్లో 200 రకాల ఔషధాలు : కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో అన్న సంజీవని దుకాణాల్లో 200 రకాల మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ భాస్కర్ చెప్పారు. డీఆర్‌డీఏ ద్వారా అమలు చేస్తున్న పథకాల అమలుతీరుపై కలెక్టరేట్‌లో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 'జనరిక్' మందుల ప్రాముఖ్యత గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా ఎక్కువ శాతం మంది వాటిని కొనుగోలు చేసేలా చేయాలన్నారు. చంద్రన్న బీమా పథకం కింద బాధిత కుటుంబాలకు త్వరితగతిన చెక్కులను పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా పర్యాటక కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ఏలూరు గ్రీన్‌సిటీ వద్ద రెండు ఎకరాల్లో ఆడిటోరియం నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. కొవ్వూరు గోష్పదక్షేత్రం వద్ద ఆడిటోరియంను నిర్మించడంతో పాటు పర్యాటకుల కోసం పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పాపికొండలు, పోలవరం ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దే పనులను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో పర్యాటకరంగం అభివృద్ధికి నిధులు అందుబాటులో ఉన్నా సకాలంలో ఎందుకు పనులను పూర్తిచేయలేకపోతున్నారని అధికారులను ప్రశ్నించారు. కొల్లేరు ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నాగచంద్రారెడ్డి

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బొమ్మారెడ్డి వెంకటనాగచంద్రారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఏలూరులో జరిగిన భాజపా ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ ప్రకటించారు. అనంతరం నాగచంద్రారెడ్డిని కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు, శ్రీనివాసవర్మలు పూలదండలతో సత్కరించారు. కామవరపుకోట మండలం పొలాసిగూడేనికి చెందిన నాగచంద్రారెడ్డి గతంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు.

సమష్టి కృషితో అధికారంలోకి..

రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతాపార్టీ అధికారం చేపట్టే అవకాశాలున్నాయని.. దీనికోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరముందని పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ప్రస్తుతం దేశ, రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయిలో భాజపా ఉందన్నారు.



నాగచంద్రారెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు మాట్లాడుతూ నాయకులు, కార్యర్తలు క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించడంతో పాటు పరిష్కారానికి కృషిచేసి ప్రజల నమ్మకాన్ని పొందాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కురెళ్ల సుధాకర కృష్ణ, తాతాజీ, ఐటీసెల్ కన్వీనర్ గణపతిరాజు, నగర అధ్యక్షుడు నాగం శివ, జిల్లా ఉపాధ్యక్షుడు ముద్దాని దుర్గారావు, ఏలూరు, చింతలపూడి, దెందులూరు, నిడదవోలు, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర -88, రిటైల్ ధర -103, చికెన్ విత్ స్కిన్ -144, చికెన్ స్కిన్‌లెస్ - 170

బంగారం, వెండి ధరలు



10 గ్రాములు	19-08-17	18-08-17
22 క్యారెట్ల బంగారం	రూ. 27,635	రూ. 27,835
24 క్యారెట్ల బంగారం	రూ. 29,560	రూ. 29,770
వెండి కిలో	రూ. 39,170	రూ. 39,170

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	9,000
పాత కాయ చిన్నసైజు	8,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	8,300
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురుడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

బాధ్యతల నుంచి షణ్మోహన్ రిలీవ్



బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏ పీవో ఎస్.షణ్మోహన్ తన బాధ్యతల నుంచి శనివారం రిలీవ్ అయ్యారు. ఏలూరులో జిల్లా సంయుక్త కలెక్టర్ కోటేశ్వరరావుకు ఆయన ఛార్జి అప్పగించారు. 2015 డిసెంబరు 7న ఐటీడీఏ పీవోగా, కుక్కునూరు ఉప కలెక్టర్‌గా షణ్మోహన్ విధుల్లో చేరారు. గత నెల 17న ఈయనను పదోన్నతిపై అమరావతి సీఆర్‌డీఏ అదనపు కమిషనర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. పోలవరం ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియలో పెండింగ్ సమస్యలను పరిష్కరించిన అనంతరం రిలీవ్ అయ్యారు. ఐటీడీఏ పీవోగా జేసీ కోటేశ్వరరావు పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ

ముగ్గురు వ్యక్తులకు తప్పిన ప్రాణాపాయం

అనంతపల్లి (నల్లజర్ల), న్యూస్‌టుడే: ఉదయం లేచిన వేళ మంచిది కావడంతో పెద్ద ప్రమాదం చోటుచేసుకున్నా ప్రాణాలతో బయటపడ్డామని ఆ కుటుంబసభ్యులు తెలిపారు. నల్లజర్ల మండలం అనంతపల్లిలో కొవ్వూరు- గుండుగొలను రహదారి పక్కనున్న సుంకర ప్రసాద్ అనే వ్యక్తి ఇంట్లోకి లారీ దూసుకుపోయిన ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. విశాఖపట్టణం నుంచి విజయవాడకు ఆహార పదార్థాల తయారీకి వినియోగించే పౌడర్‌తో వెళుతున్న లారీ డ్రైవర్ కె.బోస్‌కు అనంతపల్లి వద్దకు వచ్చేసరికి నిద్ర ఆవహించింది. దీంతో లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న ఇంట్లోకి దూసుకుపోయింది. రెండు పోర్షన్లు కలిగిన ఇంట్లో లారీ దూసుకుపోయిన పోర్షన్లో కాకుండా వేరే పోర్షన్లో సుంకర ప్రసాద్, ఆయన భార్య సునీత, పక్కింటి వారైన కెల్లా రమణ, అతని భార్య సత్యవతి కూర్చొని మాట్లాడుకుంటున్నారు. దీంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో వాషింగ్ మిషన్, ఫ్రిజ్, టీవీ, గ్రైండర్, మంచం ధ్వంసమయ్యాయి.



అనంతపల్లిలో ఇంటిలోకి దూసుకెళ్లిన లారీ

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగాలల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌వేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయతరమా - బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు - మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ - సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ - తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ - టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ - మ్యాకోరోని చీజ్ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ - ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC — ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా — ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO — ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, సాయంత్రం: 06-17 ది డార్క్‌నైట్, రాత్రి: 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

స్టార్ మూవీస్ — ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, మధ్యాహ్నం: 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, సాయంత్రం:04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, రాత్రి: 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB — ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, మధ్యాహ్నం: 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, సాయంత్రం: 05-49 సీడన్ రెక్స్, రాత్రి: 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD — ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, మధ్యాహ్నం: 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, రాత్రి: 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. మిరపనాట్ల సమయంలో మెలకువలు
2. జీవాల్లో మెరుగైన పునరుత్పత్తికి యాజమాన్యం
3. ఆయిల్ పామ్‌లో గెలకుళ్ళు నివారణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

సైలేజి (పాతర గడ్డి): పచ్చిమేతను చిన్న ముక్కలుగా నరికి గుంతలో పాతరేయటాన్ని సైలేజి అంటారు. దీన్ని పశువులకు ఎండుమేతతో కలిపి పాలు పితికిన తరువాత లేదా పిండడానికి నాలుగు గంటల ముందు మేపాలి. ముదురు గోధుమ లేదా నలుపురంగు కలిగి, పులుపు వాసన వచ్చే సైలేజిని వాడకూడదు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పంటలకు పొటాష్ ప్రాధాన్యం

పైరుకు పొటాషియం పోషకం తగినంత మోతాదులో అందినపుడు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటుందని డాక్టర్ కేయల్.రావ్ గరికపాడు కేవీకే శాస్త్రవేత్తలు పి.వెంకట సుబ్బయ్య, జ్యోతి, రాజశ్రీ వివరించారు.

- ★ మొక్కల్లో జరిగే జీవ రసాయన క్రియలకు, ఆకుల్లో తయారైన పిండి పదార్థం ఇతర భాగాలకు చేరేందుకు, ఎంజైముల తయారీలోను పొటాష్ ఉపయోగపడుతుంది.
- ★ పైరుకు రోగ నిరోధక శక్తిని పెంచి పురుగులకు, తెగుళ్ళకు త్వరగా లొంగిపోకుండా చేస్తుంది. శాఖీయ భాగాలను, కాండాన్ని బలపరిచి నేలపై వాలిపోనీయదు.
- ★ గింజకట్టు పూర్తిగా బరువుగా ఉండి, గింజల నాణ్యత పెరుగుతుంది. ప్రత్యేకించి పండ్లు, కూరగాయల్లో ఉత్పత్తుల నాణ్యత పెరగడానికి దోహదపడుతుంది.
- ★ వర్షాభావ పరిస్థితులు, చలి వాతావరణం వంటి ప్రతికూల పరిస్థితులను పైరు తట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. పత్తి, మిరప, ఉల్లి, పసుపు, అల్లం, అరటి, వేరుసెనగ, కొబ్బరి మొదలైన పైర్లు పొటాష్‌ను అధికంగా తీసుకుంటాయి.

పొటాష్ లోపిస్తే..

- ★ ముదురు ఆకుల అంచులు ఆకుపచ్చని రంగు నుండి పసుపురంగుకు మారి ఎండిపోవడం, ఆకుల మొనలు గోధుమ రంగుకు మారి దిగువ భాగానికి విస్తరిస్తాయి.
- ★ పెరుగుదల నెమ్మదిగా ఉండి మొక్క గిడసబారుతుంది. కాండం బలంగా ఉండక సులభంగా వాలిపోతుంది.
- ★ త్వరితంగా చీడపీడలకు గురవుతుంది. దీంతో పంట నాణ్యత, దిగుబడి తగ్గిపోతుంది. పండ్లు, కూరగాయ పంటల్లో రంగు, రుచి, వాసన, రవాణాలో నిల్వ ఉండే గుణం బాగా క్షీణిస్తాయి.
- ★ పైర్లకు పొటాష్ పోషకాన్ని మ్యూరేట్ ఆఫ్ పొటాష్, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వంటి సూటి ఎరువుల ద్వారా గాని పొటాష్ ఉన్న కాంప్లెక్స్ ఎరువుల ద్వారా గాని వేసి అందించవచ్చు.
- ★ మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం క్లోరైడ్) ఎరువు పూర్తిగా నీటిలో కరుగుతుంది. ఇందులో 60శాతం పొటాష్, 48శాతం క్లోరైడ్ ఉంటుంది. సాధారణంగా తెల్లని స్ఫటికాలుగా ఉంటుంది.
- ★ ముడి పదార్థం లభించిన ప్రదేశాన్ని బట్టి ఎరుపు, తెలుపు కలిపిన చిన్న పలుకులుగా ఉండవచ్చు. ఇది అన్ని రకాల నేలల్లో సాధారణ పైర్లకు వేసుకోవచ్చు.

క్లోరైడ్ వల్ల నాణ్యత దెబ్బతినే పొగాకు, బంగాళదుంప పైర్లకు మాత్రం వేయరాదు. ఈ పైర్లకు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం సల్ఫేట్) లో 50శాతం పొటాష్‌తో పాటు 18 శాతం గంధకం ఉంటుంది. ఇది నీటిలో పూర్తిగా కరుగుతుంది. ఇది అన్ని రకాల పైర్లకు వాడుకోవచ్చు. కానీ దీని ధర మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కన్నా ఎక్కువగా ఉంటుంది. నాణ్యత కోసం పొగాకు, బంగాళదుంప, నిమ్మ, ద్రాక్ష, అరటి, మిర్చి పైర్లకు వాడుకోవచ్చు. పొటాష్ ఎరువులను మెట్ట పైర్లల్లో ఒకేసారి, మాగాణి ఆరుతడి పైర్లల్లో రెండు సార్లుగా విభజించి వేసుకోవాలి.



పొటాష్ లోపించిన ఆకు

మార్కెట్‌లో పొటాష్ ఎరువులు

మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (60శాతం), సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (50శాతం), 15-15-15, 14-35-14, 12-32-16, 10-26-26, 17-17-17, 19-19-19, 14-28-14 మొదలైనవి.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు (వ్యవసాయం)

వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు

వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాలు ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.

గాలికుంటు వ్యాధి: ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలి గిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశు వైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యుమోనియా వ్యాధి: పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధిబారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

– న్యూస్‌టుడే, పాలకోడేరు

అన్నదాత.. స్వయం ప్రదాత!



2.20 లక్షల హెక్టార్లు జిల్లాలో వరి విస్తీర్ణం

1.50 లక్షల ఎకరాలు చేపల చెరువులు

2 లక్షల ఎకరాలు రొయ్యల చెరువులు

6.50 లక్షలు మొత్తం రైతులు

యలమంచిలి, న్యూస్‌టుడే

★ చించినాడకు చెందిన సత్యనారాయణరాజు అయిదు ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు. పంట 50 కౌంటుకు వచ్చేసరికి వాతావరణంలో మార్పుల వల్ల పట్టు బడి చేయాల్సివచ్చింది. మార్కెట్లో ధరచూస్తే 50కౌంటు రూ.260 మాత్రమే ఉంది. చేసేదేంలేక అయిన కాడికి పంటను అమ్ముకోవాల్సి వచ్చింది. ఇదంతా 20రోజుల కిందట పరిస్థితి. ఇప్పుడు అదే 50 కౌంటు రొయ్యల ధర కిలో రూ.360 పలుకుతోంది. అంటే టన్నుకు రూ.లక్ష ధర పెరిగింది. అయిదు ఎకరాలకు కనీసం 10 టన్నుల సరకు తీసిన రొయ్యరైతు 20రోజుల వ్యవధిలో రూ.10లక్షలు నష్టపోయాడు. ఇది ఒక్క సత్యనారాయణరాజు పరిస్థితేకాదు.. రొయ్యలసాగుచేసే ప్రతీ రైతు ఎదుర్కొంటున్న సమస్యే.

★ వ్యవసాయంలో ఏ ఉత్పత్తికైనా దళారుల ప్రమేయం లేనిదే విక్రయాలు సజావుగా సాగిని పరిస్థితి నెలకొంది. బజార్లో వారు చెప్పిందే ధర. వారు చూపిందే నాణ్యత. దీని వల్ల ఆయా వ్యవసాయ ఉత్పత్తులు పండించే అన్నదాతలు అడుగడుగునా మోసపోతున్నారు. నిలువెల్లా నష్టపోతున్నారు. వీటన్నిటినీ నిలువరించి అన్నదాతను స్వయంప్రదాతగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కిసాన్ సంపద యోజన పథకంలో భాగంగా వ్యవసాయ ఉత్పత్తుల క్లస్టర్లు ఏర్పాటుచేసి రైతాంగానికి మేలు చేయనుంది. ధరలు నొక్కిపెట్టి అన్నదాతల నుంచి అతి తక్కువకు ఉత్పత్తులను కాజేసే దళారులకు.. కృత్రిమ కొరత సృష్టించి ఒక్కసారిగా ధరలను పెంచుతున్న అక్రమార్కుల ఆగడాలకు కొత్త పథకం కళ్లెం వేయనుంది.

సంపదకు అండగా.. ఉత్పత్తులకు దండుగా!

ధరలునొక్కి పెట్టే దళారులకు కళ్లెం వేయనున్న సర్కారు

వ్యవసాయ ఉత్పత్తుల క్లస్టర్లు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కిసాన్ సంపద యోజన అనే సెంట్రల్ సెక్టార్ స్కీమ్‌ను భారత ఆహార ఉత్పత్తుల మంత్రిత్వశాఖ ద్వారా అమలుచేయడానికి నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న మహిళా స్వయం సహాయక సంఘాల మాదిరిగా వ్యవసాయ ఉత్పత్తులు చేసే రైతులను సర్కారు ప్రోత్సహించనుంది. అంటే వరి, చెరకు, చేపలు, రొయ్యల వంటి ఆహార ఉత్పత్తులు పండించే అన్నదాతలు సంఘాలుగా ఏర్పడితే వారిని అన్నివిధాలా ఈ పథకంలో ఆదుకోవడానికి ప్రభుత్వం సహకరిస్తుంది. ధరలేకుంటే ధాన్యాన్ని దాచుకోవచ్చు. కొబ్బరిని రాశులుగా పోసుకోవచ్చు. కాని పచ్చిసరకుగా పిలిచే చేప, రొయ్యలపంటలకు ఈ పథకంవల్ల ఎనలేని ప్రయోజనం చేకూరనుంది. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు త్వరలో వెల్లడికానున్నాయి.



ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్

50 శాతం రాయితీతో..

పట్టుబడికి వచ్చిన రొయ్యలను నాలుగు రోజులు ఆపలేక లేదా ధరలు లేకున్నా చేతికొచ్చిన పంటను నిల్వచేసుకునే అవకాశం లేక రొయ్య రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. పోని ధైర్యం చేసి శీతల గిడ్డంగి ఏర్పాటు చేసుకుందామంటే రూ.కోట్లలో వ్యవహారం. అందువల్ల రొయ్యరైతులు ధర ఉన్నా.. లేకపోయినా పట్టుబడి చేయాల్సివస్తే అత్యవసరంగా అమ్మేయాల్సిందే. ఇటువంటి దుస్థితిని అధిగమించడానికి ఇపుడు కేంద్ర ప్రభుత్వం చేయూతనివ్వనుంది. రొయ్యరైతులు ఒక సంఘంగా ఏర్పడి వారికి కావాల్సిన ప్రాసెసింగ్ యూనిట్, శీతలగిడ్డంగి, ఐస్ పరిశ్రమలను నెలకొల్పేందుకు అధికంగా రూ.5 కోట్లవరకు 50 శాతం రాయితీ ఇస్తుంది. ఉదాహరణకు పైనచెప్పినవన్నీ పదిమంది రైతులకు ఉపయోగపడేలా నిర్మించుకోవాలంటే రూ.5 కోట్లు అవసరమైతే అందులో రూ.2.50కోట్లు కేంద్రప్రభుత్వం రాయితీగా విడుదలచేస్తుంది. రైతులు పెట్టుబడే పెట్టే మొత్తంలో 80 శాతం వరకు బ్యాంకు రుణం ఇస్తుంది. అంటే రూ.5 కోట్లలో రూ.కోటి రైతులు భరించాల్సి వస్తుంది.

మిక్కిలి ప్రయోజనం..

ఈ పథకం అమల్లోకి వస్తే రైతు పండించిన పంటను ధరవచ్చేవరకు శీతలగిడ్డంగిలో నిల్వచేసుకోవచ్చు. రొయ్యపంటకు 20 రోజులవ్యవధిలో ధరలు మారిపోతుంటాయి. పట్టుబడి చేసిన రొయ్యలను తలతీసేసి శీతల గిడ్డంగిలో ఉంచితే ఏడాదిపాటు నిల్వ ఉంటుంది. వేసవి లేక మరికొన్ని సందర్భాల్లో ఐస్‌కు కృత్రిమ కొరత సృష్టించి ఐస్ లేదని చెప్పి దళారులు రైతులను మోసంచేసి అయిన కాడికి సరకును కొనుగోలు చేస్తుంటారు. దీనివల్ల రైతులు మానసిక ఆందోళనకు గురికావడంతోపాటు ధరల్లో నష్టపోతున్నారు. అందువల్ల ఐస్ పరిశ్రమను స్వయంగా ఏర్పాటుచేసుకుంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఐస్ సిద్ధంచేసుకోవచ్చు. మరో అడుగు ముందుకేసి ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టుకుంటే ఇతర రైతుల సరకును కొనుగోలుచేసే అవకాశం రైతు సంఘాలకు దక్కుతుంది.



శీతల గిడ్డంగి



ఐస్ పరిశ్రమ

శ్రీవారి క్షేత్రంలో భక్తుల కిటకిట

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకా తిరుమల చినవెంకన్నను దర్శించుకోవడానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో శ్రీవారి క్షేత్రం కిటకిటలాడింది. స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకొని తన్మయం పొందారు. స్వామి వారికి ప్రీతిపాత్రమైన శనివారం కావడంతో సుమారు 25 వేల మంది క్షేత్రానికి వచ్చారు. ఉదయం నుంచే భక్తులు ఆలయ పరిసరాలు, దర్శన క్యూలు, కేశ ఖండనశాల వద్ద కిటకిటలాడారు. ఆలయ తూర్పు రాజగోపురం వద్ద క్యూల ద్వారా ఆలయం లోపలకు వెళ్లారు. వీఐపీ క్యూల వద్ద కూడా బారులు తీరారు. వర్షం పడుతున్నా లెక్క చేయక భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. దర్శనానంతరం స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కాలినడకన క్షేత్రానికి వచ్చిన భక్తులకు, వృద్ధులకు ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్ ద్వారా దర్శన సౌకర్యం కల్పించారు. సామాన్య భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు సుమారు 3 గంటలసమయం పట్టింది. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.



శ్రీవారి ఆలయ పరిసరాల్లో కిక్కిరిసిన భక్తులు

అధిక మొత్తంలో ప్రసాదాల విక్రయం

ద్వారకాతిరుమల శ్రీవారి ప్రసాదాలను శనివారం అధిక మొత్తంలో విక్రయించినట్లు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. లడ్డూలు 36 వేలు, చక్కెర పొంగలి ప్యాకెట్లు 5509, పులిహోర ప్యాకెట్లు 11,730 విక్రయించామన్నారు. 8462 మంది భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించగా, 6500 మంది స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు పేర్కొన్నారు.

అమ్మా.. అందుకో ఆడపడుచు సారె

గునుపూడి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: శ్రావణమాసం పురస్కరించుకుని భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మకు పలువురు భక్తులు 'ఆడపడుచు సారె'గా పసుపు, కుంకుమ, చీర, గాజులు, 22 రకాల పండ్లు, స్వీట్లు శనివారం అందజేశారు. పట్టణ బిల్డర్స్ సంఘం అధ్యక్షుడు గన్నాబత్తుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మేళతాళాలతో సారెను తీసుకురాగా ఆలయ ఇన్‌ఛార్జి ఈవో ఎన్.ఎస్.చక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. ప్రధానార్చకుడు కొడమంచిలి సుబ్రహ్మణ్యం, కొప్పేశ్వరరావు పాల్గొన్నారు. ★ 22వ వార్డుకు చెందిన మహిళలు సారెగా పసుపు, కుంకుమ, గాజులు, సుమారు 20 రకాలు పండ్లు, స్వీట్లు తీసుకొచ్చారు. వారికి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ కారుమూరి సత్యనారాయణమూర్తి, సభ్యులు శిరిగినీడి చంద్రశేఖర్, అడ్డాల సత్యనారాయణ, కారెంపూడి ఆదిలక్ష్మి, వార్డు కౌన్సిలర్ విజ్జురోతి రాఘవకుమారి పాల్గొన్నారు.



మావుళ్లమ్మకు ఆడపడుచు సారె అందజేస్తున్న దృశ్యం

ఈ ఏడాది నుంచి ఐటీఐ తరగతులు

తాడేపల్లిగూడెం నందిబొమ్మకూడలి, న్యూస్‌టుడే: ఈ సంవత్సరం నుంచే తాడేపల్లిగూడేనికి మంజూరైన కేంద్ర ఐటీఐలో తరగతులు నిర్వహిస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం రాత్రి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం కౌన్సెలింగ్ నుంచే పట్టణంలోని కేంద్ర ఐటీఐకు సీట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరామన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన విద్యార్థులకు తాత్కాలికంగా వసతి గృహాలు ఏర్పాటు చేయకలిగితే సీట్లు ఇస్తామని చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. ఆ దిశగా ఇప్పటికే చర్యలు తీసుకున్నామన్నారు. పట్టణంలోని విమానాశ్రయ భూముల్లో నివాసముంటున్న వారు పట్టాలకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. భాజపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ గూడెం భాజపా నియోజకవర్గ కన్వీనర్‌గా నరిషే సోమేశ్వరరావును నియమించినట్లు తెలిపారు. అందరితో మమేకమై పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో భాజపా ఫ్లోర్ లీడర్ యెగ్గిన నాగబాబు, ప్రముఖ వ్యాపారవేత్త గమిని సుబ్బారావు, భాజపా నాయకులు పోతుల అన్నవరం, ఐనం బాలకృష్ణ, సిర్రాపు శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంతో అన్నదాతకు అదనపు ఆదాయం

వెంకట్రామన్నగూడెం (తాడేపల్లిగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: అన్నదాతలు ఒకే పంటపై ఆధారపడకుండా ఇతర ఆదాయ ఉత్పత్తులపై దృష్టిపెడితే అధిక రాబడిని పొందవచ్చని, ఇందుకు తేనెటీగల పెంపకం లాభదాయకమైందని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతి డాక్టర్ చిరంజీవ్ చౌదరి సూచించారు. గూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని కృషివిజ్ఞాన కేంద్రంలో ప్రపంచ తేనెటీగల దినోత్సవాన్ని ఆయన అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవ్ చౌదరి మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో తేనెటీగల పెంపకాన్ని చేపడితే రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పలువురు రైతులు నాణ్యమైన తేనెను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తూ లాభాలు పొందుతున్నారని వివరించారు. రైతులు రసాయనిక ఎరువులు, మందులు వాడకాన్ని తగ్గించి సేంద్రియ, జీవన ఎరువుల వినియోగంపై దృష్టిపెట్టాలని తెలిపారు. ఇక్కడి సదస్సుకు వచ్చిన ప్రతీ రైతు మరో ఐదారుగురు రైతులకు తేనెటీగల పెంపకంపై అవగాహన కల్పించి వారిని కూడా ప్రోత్సహించాలని వివరించారు. విస్తరణ సంచాలకుడు డాక్టర్ ఆర్వీఎస్‌కే రెడ్డి మాట్లాడుతూ కేవీకే ద్వారా రైతులకు పలు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించటంతోపాటు గిరిజన ప్రాంతాల్లోని రైతులను సొసైటీలుగా ఏర్పాటుచేసి తేనెటీగల పెట్టెలను అందజేశామన్నారు. డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డాక్టర్ ఎ.సుజాత మాట్లాడుతూ పురుగు మందులను విచక్షణ రహితంగా వాడటం వల్ల మానవాళికి ఉపయోగపడే కీటకాలతోపాటు తేనెటీగలు కూడా అంతరించిపోతున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా కేవీకేలో ఏర్పాటుచేసిన తేనెటీగల పెంపకానికి అవసరమైన వస్తుసామగ్రి, పరికరాల ప్రదర్శనను ఇన్‌ఛార్జి వీసీ తిలకించారు. ముందుగా కేవీకే రూపొందించిన ఉద్యాన పంటల్లో అధిక దిగుబడులు, తేనెటీగల ప్రాముఖ్యంపై కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాసులు, పరిశోధన సంచాలకుడు డాక్టర్ జె.దిలీప్ బాబు, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ డి.శ్రీహరి, కంప్ట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ గోపాల్, ఎస్టేట్ ఆఫీసర్ సి.వేణుగోపాల్, పాలకమండలి సభ్యులు డాక్టర్ కె.ఉమాజ్యోతి, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి.వెంకటస్వామి, ఉద్యాన పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.రమాదేవి, కేవీకే సమన్వయకర్త డాక్టర్ ఇ.కరుణశ్రీ, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ జి.షాలిరాజు, డాక్టర్ దేవీవరప్రసాద్, డాక్టర్ నిర్మల, కృష్ణా, గుంటూరు, విజయనగరం, ఉభయ గోదావరి జిల్లాల రైతులు పాల్గొన్నారు.



తేనెటీగల ప్రాముఖ్యంపై కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

తొలిదశలో గుర్తిస్తే రొమ్ము క్యాన్సర్‌కు పూర్తి చికిత్స

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రస్తుత కాలంలో మహిళలు అనేక రుగ్మతలకు గురవుతున్నారని.. వాటిని తొలి దశలోనే గుర్తించి తక్షణం చికిత్స అందించేందుకు అత్యాధునిక వైద్య విధానాలు అందుబాటులోకి వచ్చాయని క్యాన్సర్ వైద్య నిపుణుడు రవికిరణ్ బొబ్బా పేర్కొన్నారు. మహిళలలో రొమ్ము సంబంధిత సమస్యలపై రవీస్ అమెరికన్ క్యాన్సర్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యాన ఏలూరులో శనివారం రాత్రి వైద్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించేలా మహిళల్లో అవగాహన పెంచాల్సిన ఆవశ్యకత్త ఉందన్నారు. అమెరికాలో తయారైన అత్యాధునిక 3డీ డిజిటల్ మామోగ్రాం పరికరంతో ఈ వ్యాధిని తొలిదశలోనే గుర్తించవచ్చున్నారు. ఈ సదుపాయం ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా అందుబాటులోకి వచ్చిందన్నారు. అనంతరం క్యాన్సర్ వైద్య నిపుణులు సీహెచ్ సులోచన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రొమ్ము క్యాన్సర్ గుర్తింపు, చికిత్స విధానాలను వివరించారు. కార్యక్రమంలో వైద్యనిపుణులు మాధవి బొబ్బా, వినీత కాకర్ల, నగరంలో ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.



ఆహుతులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రవికిరణ్

ముంచెత్తిన వాన...

జంగారెడ్డిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెంలో శనివారం ఎడతెరిపి లేని భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచే మబ్బులు కమ్ముకుని ఉన్నా మధ్యాహ్నం నుంచి సాయంత్రం చీకటి పడే వరకు భారీవర్షం కురవడంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలన్నీ వర్షపునీటితో నిండిపోయాయి. అశ్వారావుపేట రహదారి, పాతబస్టాండు, ఆర్టీసీ బస్టాండు ప్రాంతం రహదారులు పూర్తిగా వర్షపునీటితో పొంగిపొర్లాయి. ఎక్సైజ్ కార్యాలయం, అటవీశాఖ కార్యాలయాలను వర్షపునీరు చుట్టుముట్టాయి. పలు పాఠశాలలో క్రీడా మైదానాలు చెరువులను తలపించాయి. కొత్తపేట, రామునికుంట చెరువు ప్రాంతం, ఫరెడ్డిగూడెం, తదితర లోతట్టు ప్రాంతాలలో దిగువన ఉన్న ఇళ్లలో నీరుచేరాయి. డివిజన్‌లో జంగారెడ్డిగూడెంలో అత్యధికంగా వర్షపాతం నమోదు చేసుకుంది. జంగారెడ్డిగూడెంలో 40.4 మిమీ., బుట్టాయగూడెం 31.8 మిమీ., గోపాలపురం 26.1 పోలవరం 32.4, జీలుగుమిల్లిలో 18.8 మిమీ నమోదు చేసుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

భారత జాతీయోద్యమం

ప్రతిభ

✪ వందేమాతరం ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జి B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సిస్ 2) సెంట్రల్ ఫ్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-3	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.

Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.

2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).

Eg: Would you lend me your pen please?

3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).

Eg: I would he were here now. (= I wish he were....).

4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).

Eg: I would rather die than tell a lie.

5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).

Eg: I would like to visit America. (not possible right now).

6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:

Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)

7) 'Would' with 'not' means refusal to do something.

Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?

Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).

Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.



Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following

1) How to use should and could?

2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).

b) I should be at office by 10 (Duty).

c) I should be at the station by 10, or I will miss the train (Necessity).

d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.

Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).

Eg: I thought that he could help me.

ii) It is used in indirect speech too, in place of can.

Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.

iii) 'Could' expresses for probability.

Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.

Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.

Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).

Eg: The title is appropriate for the movie

✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).

Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).

Eg: Pets can discriminate between their owners and others.

b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).

Eg: Present employment policies still discriminate against women.


✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).

Eg: The tenant of the house is refusing to vacate the house.

✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.

✪ Sensible X Foolish.

Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్ఠాత్మకమైన)

Eg: My friend holds a prestigious post in the government.

✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).

Eg: His earnings are insignificant.

మృత్తికా గణపతే... మహాగణపతి..!

✷ పర్యావరణ హితమే లక్ష్యం ✷ మట్టి విగ్రహాల వాడకమే మేలు


మట్టి వినాయక విగ్రహాలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

భారతీయ సంస్కృతిలో వినాయక చవితికి ప్రత్యేక స్థానం ఉంది. సామాజిక హితాన్ని కోరుతూ చేసే చవితి వేడుకల్లో పట్టణాలు, గ్రామాలు తేడా లేకుండా వాడవాడలా లంబోధరుని భారీ ప్రతిమలను కొలువు తీరుస్తారు. కొండంత దేవుడిని కొండంత పత్రితో కొలవలేమని తెలిసినా పోటీ పడి ఎత్తైన విగ్రహాలను ప్రతిష్ఠిస్తాం. పండుగ ఉత్సాహంలో ఆది పూజ్యుడు, విఘ్నాధిపతి అయిన గణనాథుని మట్టితో చేయాలనే సంప్రదాయాన్ని విస్మరిస్తుంటాం. పార్వతీదేవి నలుగుపిండితో బొమ్మను చేసి ప్రాణం పోసి వినాయకుని సృష్టించింది. దీనికి ప్రతికగానే వినాయక చవితికి మట్టితోగాని, పసుపుతోగాని ప్రతిమను చేసి పూజించటం సంప్రదాయమని వేదపండితులు సూచిస్తున్నారు. జంగారెడ్డిగూడెంకు చెందిన ఓ కుటుంబం గత 30 ఏళ్లుగా సంప్రదాయ రీతిలో మట్టి విగ్రహాలను తయారు చేసి అందరికీ అందిస్తూ పర్యావరణ ప్రాముఖ్యతను చాటి చెబుతున్నారు. విద్యార్థులు, మరికొన్ని సంస్థలు సైతం అదే బాటలో ముందుకు సాగుతున్నాయి.

జిల్లాలో వినాయక చవితి ఉత్సవాల హడావిడి మొదలైంది. గ్రామాల్లోను, పట్టణాల్లోను వీధుల్లో మండపాల నిర్మాణాలకు సన్నాహాలు చేస్తున్నారు. విగ్రహాల తయారీదారులు గత కొన్ని నెలలుగా వివిధ ఆకారాలతో విగ్రహాల రూపకల్పన చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే అన్నిచోట్ల వీటి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మరో వైపు పర్యావరణ ప్రేమికులు, విశ్వహిందూ పరిషత్తు, ఇతర స్వచ్ఛంద సంస్థలు సైతం మట్టి విగ్రహాలనే వాడాలంటూ ప్రజలను జాగృతం చేస్తూ ముందుకు సాగుతున్నాయి. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వెదిలిపాక వెంకటేశ్వరరావు కుటుంబం గత ముప్పై సంవత్సరాలుగా మట్టి విగ్రహాలను తయారు చేస్తూ పర్యావరణ హితాన్ని చాటి చెబుతున్నారు. ఏటా 3 వేల నుంచి 5 వేల వరకు 8 అంగుళాల పరిమాణంతో మొదలై 4 అడుగుల ఎత్తు వరకూ మట్టి విగ్రహాలను మాత్రమే తయారు చేస్తూ జీవనంలో పరమార్థాన్ని వెతుకుంటున్నారు. వీటి అమ్మకాల్లో పెద్దగా లాభాలు ఉండకపోయినా పర్యావరణ రక్షణే లక్ష్యంగా చేసుకుని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఆకృతులకు దీటుగా వీటిని తయారు చేస్తున్నామని వారు చెబుతున్నారు. నేటికీ సంప్రదాయాన్ని వదలకుండా వినాయక చవితి మొదలుకుని అన్ని పండుగలకు మట్టి పూజా సామగ్రిని, విగ్రహాలను తయారు చేసి అందిస్తున్నారు.

మేము సైతం అంటూ చిన్నారులు...

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకాన్ని నియంత్రించి పర్యావరణానికి హాని లేని మట్టి విగ్రహాల తయారీలో మేము సైతం ఉన్నామని లింగపాలెం మండలం రంగాపురం విద్యార్థులు నిరుపిస్తున్నారు. మట్టి, ఇతర రకాల పిండి వంటి వాటితో వినాయక విగ్రహాలను సొంతంగా తయారు చేసుకుంటున్నారు. వీరిని ఆదర్శంగా చేసుకుని మరికొంత మంది విద్యార్థులు అదే భాటలో పయనించేందుకు సిద్ధమయ్యారు.

విశ్వహిందూ పరిషత్తు ప్రచారం....

మట్టి విగ్రహాల వాడకం వాటివల్ల లాభాలు వంటి అంశాలపై ఏటా విశ్వహిందూ పరిషత్తు ప్రచారాన్ని కొనసాగిస్తుంది. గత ఏడాది సుమారు 700 మట్టి విగ్రహాలను పట్టణం, గ్రామాల్లో పంపిణీ చేసింది. ఈ ఏడాది కూడా 1000 విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టింది.

18 అడుగుల మట్టి విగ్రహం

పర్యావరణ పరిరక్షణలో మేము భాగస్వాములమవుతామంటూ జంగారెడ్డిగూడెం వెలమ సంఘం ఈ ఏడాది 18 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పూనుకుంది. ఈ మేరకు గత 15 రోజులుగా విగ్రహ నిర్మాణ పనులను చేపట్టి తుది దశకు వచ్చారు. ఈ విగ్రహం నిర్మాణంలో ఏ విధమైన రసాయనాలు వాడలేదని పూర్తిస్థాయిలో రేగడి మట్టిని మాత్రమే వినియోగించి వెనుక భాగంలో కర్రల సాయంతో ఏర్పాటు చేస్తున్నట్లు తయారుదారులు చెబుతున్నారు.

మట్టి ప్రతిమలే మేలు...



మట్టి సేకరణ తయారీలో ఇబ్బందులు ఉన్నా మట్టి విగ్రహాల వాడకం ఎంతో మేలు. మట్టితో చేసిన ప్రతిమల వల్ల పర్యావరణానికి ఏవిధమైన ప్రమాదం ఉండదు. గిట్టుబాటు కాకపోయినా సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం. ప్రజలు మట్టి వస్తువులను వాడితే మా లాంటివారి జీవితాల్లో వెలుగులు నింపటంతోపాటు పర్యావరణాన్ని కాపాడినట్లవుతుంది. **- వెదిలిపాక సోమరాజు, మట్టి విగ్రహాల తయారుదారు, జంగారెడ్డిగూడెం**

రసాయనాలకు దూరం...



మట్టితో తయారు చేసిన విగ్రహాలు, ఇతర వస్తువులలో ఏ విధమైన రసాయనాల వాడకం ఉండదు. అందువల్ల వృత్తి పరంగా మాకు ఆరోగ్య సమస్యలు లేవు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి విగ్రహాలకు రకరకాల రసాయనాలు వాడుతారు. వాటి నుంచి వచ్చే వాసన వల్ల పలు రకాల వ్యాధులు వస్తాయి.

- వెదిలిపాక రేవతి, విగ్రహాల తయారుదారు, జంగారెడ్డిగూడెం

పనిలోనే తృప్తి...



ఉదయం నుంచి సాయంత్రం వరకు మట్టితోనే గడిపినా మాకు ఏ విధమైన చింతా లేదు. పైగా మేము తయారుచేసే విగ్రహాలు, ఇతర వస్తువుల వల్ల ఏవిధమైన ప్రమాదం లేదు. అదే మాకు ఎంతో సంతృప్తినిస్తుంది. అందరూ మట్టి విగ్రహాలు వాడితే చాల సంతోషిస్తాం.

- సుబ్బలక్ష్మి, జంగారెడ్డిగూడెం


మట్టి విగ్రహానికి రగులు అద్దుతున్న కళాకారుడు రమేష్


సన్మాన గ్రహీతలు, అసోసియేషన్ సభ్యులతో మంత్రి మాణిక్యాలరావు, ఎమ్మెల్యే బడేటి బుజ్జి

వృత్తి నైపుణ్యంతో అభ్యున్నతి

దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాలరావు

అగ్రహారం (ఏలూరు సాంస్కృతిక), న్యూస్‌టుడే: ఫొటోగ్రాఫర్లు వృత్తిలో నైపుణ్యం పెంచుకుని స్వయంకృషితో రాణించి అభ్యున్నతి సాధించాలని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు సూచించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఏలూరులో ది ఫొటోట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన సీతారామభర్తియ కల్యాణమండపంలో శనివారం ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ ఫొటోగ్రఫీ రంగంలో సాంకేతికత బాగా పెరుగుతుందన్నారు. దీనికి అనుగుణంగా ఫొటోగ్రాఫర్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ అమీర్‌బాషా మాట్లాడుతూ అసోసియేషన్ భవన నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలన్నారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాలి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ ఉప్పాల జగదీష్‌బాబు, కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, భాజపా నగర అధ్యక్షుడు నాగం శివ, అసోసియేషన్ గౌరవసలహాదారు ఆర్.స్వామిబాబు తదితరులు ప్రసంగించారు. తరువాత సీనియర్ ఫొటోగ్రాఫర్లు పి.మధుసూదనరావు, సీహెచ్ వీరభద్రవర్మ, రాఘవులు, ఎం.కృష్ణలను మంత్రి మాణిక్యాలరావు, ఎమ్మెల్యే బడేటి బుజ్జిలు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం మంత్రి మాణిక్యాలరావును అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తెంటు శేఖర్‌బాబు, ప్రధానకార్యదర్శి సాడి నాగదుర్గాప్రసాద్, సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. తొలుత ఎన్ఆర్‌పేటలో కెమెరా ఆవిష్కర్త డాగురే విగ్రహానికి మంత్రి, ఎమ్మెల్యే తదితరులు పుష్పమాలలు వేసి అంజలి ఘటించారు. తొలుత అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు.


మాట్లాడుతున్న పోషకాహార నిపుణురాలు పద్మజ

మహిళలకు పౌష్టిహారం పంపిణీకి చర్యలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రక్తహీనత ఉన్న మహిళలకు, బాలలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ప్రపంచ బ్యాంకు ప్రతినిధి, పోషకాహార నిపుణురాలు బి.పద్మజ చెప్పారు. రక్తహీనత నివారణకు పౌష్టికాహారాన్ని తయారుచేసే విధానంపై ఏలూరు డీఆర్‌డీఏ కార్యాలయంలో అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ జిల్లాలో 8 మండలాల్లో రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు, బాలలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సదరు మహిళలకు, బాలలకు పౌష్టికాహారాన్ని స్వయం సహాయక సంఘాల మహిళాల ద్వారా తయారుచేయించి తక్కువ ధరలకు విక్రయించనున్నట్లు చెప్పారు. పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల తయారీపై తొలుత హెచ్‌డీ సమన్వయకర్తలకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. హెచ్‌డీ సమన్వయకర్తలు స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ సందర్భంగా హెచ్‌డీ సమన్వయకర్తలు తయారుచేసిన ఆహార పదార్థాలను పరిశీలించి తగు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో 'సెర్ప్' ప్రతినిధి జి.రోజారాణి, హెచ్‌డీ జిల్లా సమన్వయకర్త టి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.